ప్రజాశక్తి

ఆదివారం 31 ఆగస్టు 2025 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

ఎరువులు 'బ్లాక్'పై విచారణ

- రైతుల సమక్షంలో ఎ.కొండూరు ఎఒను విచారించిన మార్క్‌ఫెడ్ మేనేజర్
- 50 టన్నులు దారి మళ్లించినట్లు గుర్తింపు

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండల వ్యవసాయాధికారి యూరియాను పక్కదారి పట్టించినట్లు వచ్చిన ఆరోపణలపై శనివారం విచారణ జరిగింది. ఇటీవల వరకు 20 టన్నుల యూరియాను ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు దొడ్డిదారిన తరలించినట్లు వచ్చిన ఆరోపణలపై కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సాయి మల్లికా, ఎ.కొండూరు తహసీల్దార్ కె.లక్ష్మీ చీమలపాడులోని కో ఆపరేటివ్ సొసైటీలో రైతుల సమక్షంలో బహిరంగ విచారణ జరిపారు. మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ మల్లిక మాట్లాడుతూ తాము మండల కేంద్రమైన ఎ.కొండూరు రైతు సేవా కేంద్రానికి ఈనెల 6న 10 టన్నుల డిఎపి, అదేరోజున 15 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు చెప్పారు. అలాగే ఈనెల 10న రామచంద్రాపురం రైతు సేవా కేంద్రానికి 10 టన్నుల యూరియా, చీమలపాడు రైతు సేవా కేంద్రానికి 15 టన్నుల యూరియా పంపినట్లు చెప్పారు. మొత్తం ఎ.కొండూరు మండలానికి 50 టన్నుల యూరియా, డిఎపి సరఫరా చేసినట్లు రైతులకు వివరించారు. దీంతో రైతులు..

రైతుల సమక్షంలో విచారణ జరుపుతున్న మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ సాయి మల్లికా, ఎ.కొండూరు తహశీల్దారు కె.లక్ష్మీ

తమకు ఒక్క ఎరువుల కట్ట కూడా ఇవ్వలేదని వివరించారు. వచ్చిన 50 టన్నుల ఎరువులను ఆయా గ్రామాల్లోని ప్రైవేట్ ఎరువుల దుకాణాలకు తరలించి సొమ్ము చేసుకున్నట్లు మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె రైతుసేవా కేంద్రం ఇన్చార్జిని రైతుల సమక్షంలోనే పిలిపించి, ఎరువులను ప్రైవేటు దుకాణాలకు (మిగతా 2లో)

కొరతను నివారించి బ్లాక్ చేసేవారిపై చర్యలు తీసుకోండి

సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్

ఎన్‌టిఆర్ జిల్లాలో యూరియా కొరతను నివారించి, బ్లాక్ మార్కెటింగ్‌కు పాల్పడేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డివి.కష్ణ డిమాండ్ చేశారు. యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తగినంత అందుబాటులో లేదని పేర్కొన్నారు. అయితే అధికారులు మాత్రం కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని పదేపదే చెబుతున్నారని, కానీ వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని వివరించారు. ఎరువుల దుకాణాలు, సహకార సంఘాలలో తగినంత సరఫరా లేక రైతులకు యూరియా అందడం లేదని, షాపుల వద్ద రైతులు బారులు తీరి ఉండడమే దీనికి నిదర్శనమని పేర్కొన్నారు. అధికారులు, అధికార పార్టీల నాయకులు చెప్పే మాటలు ఆచరణకు నోచుకోవడం లేదని (మిగతా 2లో)

ఎ.కొండూరు ఎఒ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

తమకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్‌టిఆర్ జిల్లా ఎ.కొండూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద రైతులు శనివారం ధర్నా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో రైతులు పాల్గొని తమకు అరకొరగా యూరియా సరఫరా చేస్తున్నారని, వెంటనే సరిపడా ఇవ్వాలని నినాదాలు చేశారు. వ్యవసాయాధికారి యూరియాను బ్లాక్ మార్కెట్ కు తరలించి తమకు అందకుండా చేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎపి రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి మాట్లాడుతూ మండల రైతులు పత్తి, మొక్కజొన్న, మిర్చి తదితర పంటలను మొత్తం 25 వేల ఎకరాల్లో సాగు చేశారని, ఎకరానికి 2 కట్టల చొప్పున 50 వేల యూరియా బస్తాలు అవసరం కాగా, అరకొరగా ఇస్తున్నారని అన్నారు. మార్క్‌ఫెడ్ ద్వారా రైతు సేవా కేంద్రాలకు వచ్చిన 35 (మిగతా 2లో)

డాబా కొట్లు సెంటర్లో పడవలో కూర్చొని వినూత్న నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు సిహెచ్.బాబూరావు, బి.రమణరావు, బి.సత్యబాబు తదితరులు

బుడమేరుపై రాజీలేని పోరు

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబురావు
- వరద నివారణ శాశ్వత చర్యలకు రూ.10 వేల కోట్లు విడుదలకు డిమాండ్
- పడవలో కూర్చుని వినూత్న నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : బుడమేరు వరద ముంపు నివారణ శాశ్వత చర్యల్లో, ముంపు బాధితులను ఆదుకోవడంలో టిడిపి కూటమి ప్రభుత్వ ఘోరంగా విఫలమైందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు చిగురుపాటి బాబూరావు పేర్కొన్నారు. విజయవాడ అజిత్‌సింగ్ నగర్ దాబాకొట్ల సెంటర్ ఫ్లైఓవర్ సమీపంలో బుడమేరు ముంపు నివారణ శాశ్వత చర్యల్లో ప్రభుత్వ వైఫల్యాన్ని నిరసిస్తూ, శాశ్వత నివారణ చర్యలకు తక్షణం రూ.10 వేల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలు శనివారం నిరసన చేపట్టారు. తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వం వట్టి మాటలు కట్టి పెట్టి, నిర్దిష్ట చర్యలు చేపట్టాలని నినదించారు. మరోసారి వరద ముంపునకు గురి కాకుండా, పడవల్లో ప్రయాణించాల్సిన పరిస్థితి రాకుండా చూడాలని నిరసన శిబిరం వద్ద పడవలో నేతలు కూర్చుని వినూత్న నిరసన తెలిపారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన నిరసన 11 గంటల వరకు సాగింది. కరపత్రాలు పంపిణీ చేసి, సంతకాలను సేకరించారు. సిపిఎం నిరసన కార్యక్రమానికి పలు సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో బాబురావు మాట్లాడుతూ సింగ్‌నగర్ ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయేటట్లు (మిగతా 2లో)

ఒక్క దరఖాస్తూ లేదు

- 55 బార్లకు టెండర్లు నిల్ • 75 బార్లకు 262 దరఖాస్తులు
- లాటరీ ద్వారా 62 కేటాయింపు • 13 బార్లకు మరోసారి లాటరీ
- దరఖాస్తులు రానివాటికి కొత్త నోటిఫికేషన్

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల కాలానికి (01.09.2025 నుండి 31.08.2028 వరకు) ప్రకటించిన నూతన బార్ పాలసీలో భాగంగా ఎన్టీఆర్ జిల్లాలో సాధారణ కేటగిరీ కింద 130 బార్లు, గీత కులాల వారికి ప్రత్యేకంగా 10 బార్లు కేటాయింపునకు

లాటరీ తీస్తున్న ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ

శనివారం లాటరీ ప్రక్రియ చేపట్టారు. నగరంలోని కలెక్టరేట్‌లోని శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బార్ల కేటాయింపు ప్రక్రియ ముగిసింది. విజయవాడ ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీనివాసరావు, జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి ఎస్.శ్రీనివాసరావు దరఖాస్తుదారుల సమక్షంలో కలెక్టర్ జి.లక్ష్మీశతో లాటరీ విధానంలో పారదర్శకంగా బార్లు కేటాయించారు. ఓపెన్ కేటగిరీలో ప్రకటించిన 130 బార్లకుగాను 75 బార్లకు మాత్రమే మొత్తం 262 దరఖాస్తులు వచ్చాయి. 55 బార్లకు ఒక్క దరఖాస్తు కూడా రాలేదు. వీటిలో నిబంధనల ప్రకారం కనీసం 4 దరఖాస్తులు వచ్చిన 62 బార్ల కేటాయింపు లాటరీ ద్వారా జరిగింది. ఓపెన్ కేటగిరీలో ఒక (మిగతా 2లో)

కృష్ణాజిల్లాలో 43 బార్లకు 112 దరఖాస్తులు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణాజిల్లాలో మద్యం బార్ల అనుమతులకు శనివారం లాటరీ పద్ధతిలో కేటాయింపు ప్రక్రియను జిల్లా జాయింట్ కలక్టర్ గీతాంజలి శర్మ ఆధ్వర్యంలో చేపట్టారు. కష్ణాజిల్లాలో 43 బార్లకు టెండర్లు ఆహ్వానించారు ఎక్సైజ్ (మిగతా 2లో)



ప్రక్రియను పరిశీలిస్తున్న కృష్ణాజిల్లా జెసి గీతాంజలి శర్మ

యూరియా కోసం ఎదురుచూపు

లోడు వచ్చిన వెంటనే ఖాళీ

ప్రజాశక్తి - గుడివాడ : కష్ణాజిల్లా గుడివాడ మండలంలో యూరియా కొరతతో రైతులు దిగాలు చెందుతున్నారు. ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతు గతంలో సాగునీరు కోసం ఎదురు చూస్తే ప్రస్తుతం యూరియా కొరత రైతును మరింత క్షోభకు గురిచేస్తోంది. ఎరువులు మొదటి కోటా ఎలాగోలా పూర్తి చేసిన రైతు రెండో కోటాకు అవస్థలు పడాల్సి వస్తోంది. ప్రైవేటు వ్యాపారులు, పిఎసిఎస్, ఆర్‌ఎస్‌కెల చుట్టూ తిరుగుతూ ఎరువులు ఎప్పుడు వస్తాయో అని వేయి కళ్లతో ఎదురు చూస్తున్నారు. సమయానికి ఎరువులు చల్లకపోవడంతో దిగుబడి తగ్గుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అరకొరగా వస్తున్న యూరియా కోసం రైతులంతా పరుగులు పెట్టడంతో ఒక్క రోజులోనే ఖాళీ అయిపోయే పరిస్థితి నెలకొంది. గుడివాడ మండలంలోని 21 గ్రామ పంచాయితీల పరిధిలో 14,700 ఎకరాల్లో పంటలు సాగుచేస్తున్నారు. ఎకరానికి యూరియా కట్టన్నర చొప్పున 1036 టన్నులు అవసరం ఉంది. కానీ ప్రస్తుతం రెండు కోటాలకు కలిపి 885 టన్నుల యూరియా మాత్రమే సరఫరా అయ్యింది. ఇంకా 151 టన్నుల యూరియా సరఫరా కావాల్సి ఉంది. దీనికితోడు ప్రైవేటు దుకాణాలదారులు యూరియాతోపాటు మరో రకం ఎరువులు, గుళికలు, పురుగు మందులు వాడాలని రైతులకు అంటగడుతున్నారు. సన్న, చిన్నకారు రైతులు తప్పని పరిస్థితుల్లో అవసరం లేకపోయినా కొనాల్సి వస్తుంది. ప్రభుత్వం స్పందించి చిన్న, సన్నకారు రైతులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు.

ఆర్‌ఎస్‌కెలు, ప్రైవేటు వ్యాపారుల చుట్టూ తిరుగుతున్నా : నత్తా సుబ్బారావు, రైతు

ఆర్‌ఎస్‌కె, ప్రైవేటు వ్యాపారుల చుట్టూ తిరిగినా యూరియా లేదని చెపుతున్నారు. నానో యూరియా తీసుకుందామనుకున్నా స్ప్రే చేయడానికి ఎక్కువ ఖర్చవుతుంది. గుడివాడలో యూరియా కోసం తిరగని షాపు లేదు. అత్యవసర పరిస్థితుల్లో వేరే చోట నుంచి యూరియా కొనుగోలు చేశాం.

20 రోజులు ఆలస్యంగా చల్లాం : రైతులు చంటి, మనోజ్

యూరియా లేక పోవడంతో 20 రోజులు ఆలస్యమైంది. సరైన సమయానికి అందకపోవడంతో 20 రోజులు ముందు చల్లాల్సి ఉండగా, 20 రోజులు ఆలస్యంగా చల్లాల్సి వచ్చింది. మార్కెట్లో యూరియాతో పాటు 20-20 డిఎపి కూడా అందుబాటులో లేదు.

పిఎసిఎస్‌ల ద్వారా యూరియా అందిస్తున్నాం బి అనంతలక్ష్మీ, ఎఒ, గుడివాడ మండలం

ఆర్‌ఎస్‌కెల ద్వారా రైతులకు యూరియా సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు 885 టన్నుల యూరియా సరఫరా చేశాం. ఇంకా మూడో కోటా కింద 151 టన్నుల యూరియా అవసరం ఉంది. బ్లాక్ మార్కెట్లో దీనిని అధిక ధరలకు అమ్మినా, రైతులను ఇబ్బందులకు గురిచేసినా చర్యలు తీసుకుంటాం.

పోలీసు అధికారులకు ఆత్మీయ వీడ్కోలు

ప్రజాశక్తి-విజయవాడ : ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించి, కర్తవ్య నిర్వహణలో చిత్తశుద్ధి, అంకిత భావంతో పోలీస్ శాఖ ద్వారా ప్రజలకు విశిష్ట సేవలందించి శనివారం ఉద్యోగ విరమణ చేసిన ఆరుగురు పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు , అడ్మిన్ డి.సి.పి. కె.జి.వి. సరిత , ఇతర పోలీస్ అధికారులతో కలిసి అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికారు. అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీసు ట్రాఫిక్ వింగ్ ఎవిఎల్ ప్రసన్నకుమార్, సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు, టాస్క్ ఫోర్స్ బి కృష్ణమోహన్, అస్సిస్టెంట్ సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు డి నయోమి, అస్సిస్టెంట్ రిజర్వ్ సబ్‌ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీసు కోటేశ్వరరావు, హెడ్ కానిస్టేబుల్ ఆర్ శివకృష్ణ, అస్సిస్టెంట్ రిజర్వ్ హెడ్ కానిస్టేబుల్ వై డేవిడ్‌రాజు పదవి విరమణ పొందారు.ఈ సంధర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పధవీ విరమణ చేస్తున్న అధికారులంధరికి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఒక్క అధికారి, వారి కుటుంబ సభ్యులను ఆత్మీయంగా పలకరించి వారి యోగక్షేమాల గురించి తెలుసుకున్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలని సి.పి కోరారు.అనంతరం పదవీ విరమణ చేసిన అధికారులను అభినందించి పోలీస్ మర్యాదలతో శాలువాలతో సత్కరించి ఆత్మీయ వీడ్కోలు పలికినారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి.(కె.జి.వి.సరిత , క్రైమ్ డి.సి.పి. కె. తిరుమలేశ్వర రెడ్డి , ఎ. ఓ. సునీత , క్రైమ్ ఏ.డి.సి.పి. ఎం. రాజారావు , ఆర్.ఐ. శ్రీనివాసరావు , ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. సోమయ్య, అసోసియేషన్ సంఘ సభ్యులు , అధికారులు, ట్రాఫిక్ అధికారులు, సి.పి.ఓ. సిబ్బంది, పోలీస్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

బ్యారేజి ఇన్‌ఫ్లో 2,98,838 క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : విజయవాడ ప్రకాశం బ్యారేజీ వద్ద వరద ప్రవాహం భారీగా తగ్గింది. కొన్ని రోజులుగా బ్యారేజీ వద్ద వరద ఉధతి కొనసాగిన సంగతి తెలిసిందే. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్టుల నుంచి వరద ప్రవాహం తగ్గడంతోపాటు తెలంగాణలోని ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లాల్లో వర్షాలు తగ్గుముఖం పట్టడంతో వాగులు, వంకల ఉధృతి కూడా తగ్గిపోయింది. దీంతో కృష్ణానదికి చేరుతున్న వరద ప్రవాహం భారీగా తగ్గింది. శనివారం 2 లక్షల 98 వేల 838 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగింది. దీంతో 2 లక్షల 86 వేల 900 క్యూసెక్కుల నీటిని బ్యారేజీకి చెందిన 69 గేట్లను ఎత్తి సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. అలాగే కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 7,425 క్యూసెక్కులు, పశ్చిమ ప్రధాన కాల్వలకు 4,513 కూసెక్కులు మొత్తం 11,938 క్యూసెక్కుల నీటిని వ్యవసాయ సాగు పనుల నిమిత్తం విడుదల చేశారు. బ్యారేజీ వద్ద 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతోంది.

ఒరిజినల్ డాక్యుమెంట్స్ పోయినవి

కృష్ణాజిల్లా, గుడివాడ పట్టణం, సత్యనారాయణపురం నివాసితులైన గుమ్మడి రామకృష్ణ ప్రసాద్ S/o బసవయ్య కు సంబంధించిన మచిలీపట్నం, ఈడేపల్లి, అశోక్ నగర్ మున్సిపల్ రెవెన్యూ వార్డ్ ఆర్‌ఎస్ నెంబర్ 357/2B, డోర్ నెంబర్ 15/544-2 కు చెందిన 355 చదరపు గజాల ఖాళీ నివేశన స్థలం డాక్యుమెంట్ నెంబర్ 5707/2016 జిరాక్స్ కాపీలు మరియు ఒరిజినల్ వీలునామా డాక్యుమెంట్ నెంబర్ 287/2021 స్థిరాస్తికి సంబంధించి విడగొట్టబడిన 2 డాక్యుమెంట్స్ పార్ట్-1 : 177.77చ.గ. పార్ట్-2 : 177.77 చ.గ. మరియు కోర్టులో విడాకులు పొందిన పత్రములు అన్ని ఉన్న సంచి 29/8/2025వ తేదీన గుడివాడ నుంచి మచిలీపట్నం బస్సులో ప్రయాణిస్తుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయగలరు.

గుమ్మడి రామకృష్ణ ప్రసాద్, బాలాజీ థియేటర్ పక్కన సత్యనారాయణ పురం, గుడివాడ, కృష్ణాజిల్లా
ఫోన్ నెం.9963830211

మొదటిపేజీ తరువాయి

ఎరువులు 'బ్లాక్'పై విచారణ

ఎందుకు తరలించారని విచారించారు. దీంతో ఆ ఇన్ఛార్జి...'ఏవో నీకు సంబంధం లేదు, అన్ని విషయాలను నేనే చూసుకుంటాను' అని అన్నట్లు విచారణ అధికారులకు తెలియజేశారు. దీంతో అధికారులు అతిని వద్ద రాతపూర్వకంగా స్టేట్మెంట్ రికార్డ్ చేశారు. అనంతరం కో-ఆపరేటివ్ బ్యాంకులోని ఎరువుల నిల్వ గోడౌన్‌ను, చీమలపాడులోని రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. ఎరువుల కట్టల దిగుమతికి గోడౌన్లు బాగానే ఉన్నాయి కదా, మీరు ప్రైవేటు వ్యక్తులకు ఎందుకు తరలించారని రైతుల సమక్షంలోనే ప్రశ్నించారు. అలానే ఎరువుల కట్టలు వచ్చిన విషయాన్ని టాంటాం వేయించాల్సి ఉన్నా ఎందుకు వేయించలేదని ప్రశ్నించారు. దీంతో ఏవో పొంతన లేని సమాధానం చెప్పేందుకు ప్రయత్నించగా, విచారణాధికారి మందలించారు. చీమలపాడు సహకార సొసైటీ వద్ద ఎరువుల దుకాణాలలో అధిక ధరలకు ఎరువులను విక్రయించినట్లు కొందరు రైతులు చెప్పిన విషయాన్ని రికార్డు చేశారు. అనంతరం రామచంద్రాపురం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించారు. అక్కడికి వచ్చిన ఎరువులు అదే గ్రామంలోని ఎరువుల దుకాణాలకు తరలించినట్లు తెలిసింది. అనంతరం విచారణ అధికారులు ఎ.కొండూరులోని ఏవో కార్యాలయానికి వెళ్లి విచారించారు. నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించనున్నట్లు విచారణ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి పానెం ఆనందరావు, రైతు సంఘం మండల కార్యదర్శి ఆళ్ల అమ్మిరెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు భరోతు పీక్లా నాయక్, ఎస్‌టి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.భీమానాయక్, సహకార సంఘం అధ్యక్షుడు బెజవాడ శంకర్, టిడిపి గ్రామ అధ్యక్షుడు కొండెపాటి సుబ్బారావు తదితరులు ఏవో అవినీతి చర్యలను విచారణ అధికారుల దష్టికి తీసుకువెళ్లి ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఎ.కొండూరు ఎఒ కార్యాలయం వద్ద రైతుల ధర్నా

టన్నుల యూరియాను మండల వ్యవసాయాధికారి పిఎసిఎస్‌లకు పంపకుండా ప్రైవేటు డీలర్లకు దొడ్డిదారిన తరలించి సొమ్ము చేసుకున్నారని ఆరోపించారు. దీంతో ప్రభుత్వ ధర ప్రకారం రూ.260 కాకుండా ప్రైవేటు వ్యాపారుల వద్ద గత్యంతరం లేక రూ.300 నుండి రూ.400 వరకు చెల్లించి కొనుగోలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. వెంటనే విచారణ చేపట్టి ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో కౌలు రైతు సంఘం నాయకులు పానెం ఆనందరావు, సిఐటియు నాయకులు జెట్టి వెంకటేశ్వరరావు, బొమ్మిన శ్రీను, సుందరయ్య, టి.లక్ష్మయ్య, కేవళ, జి.నారాయణ, యోహాను, మల్లికార్జునరావు, రాము పాల్గొన్నారు.

కొరతను నివారించి బ్లాక్ చేసే వారిపై చర్యలు తీసుకోండి

విమర్శించారు. మరోపక్క మండల వ్యవసాయ అధికారుల వద్దకు వచ్చిన ఎరువులను బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారని వివరించారు. ఎ.కొండూరు మండలంలో ఎరువులు పక్కదారి పట్టడంపై అధికారులు విచారణ జరిపారని, ఎరువుల సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యాన తహాశీల్దారు కార్యాలయం వద్ద రైతులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రం అందజేశారని తెలిపారు. బ్లాక్ మార్కెట్‌కు ఎరువులను తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా రైతులకు అవసరమైన యూరియా, ఇతర ఎరువులను సక్రమంగా అందించాలని డిమాండ్ చేశారు.

బుడమేరుపై రాజీలేని పోరు

చేసి, ఒక పీడకలను మిగిల్చిన బుడమేరు ముంపు శాశ్వత నివారణా చర్యలు చేపట్టాలని కోరారు. లేకపోతే రాజకీయాలకతీతంగా అందరినీ కలుపుకొని విశాల ఐక్యతతో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సింగ్‌నగర్‌ను బుడమేరు ముంచెత్తిన సెప్టెంబర్ 1వ తేదీకి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద బుడమేరు ముంపు బాధితుల ఐక్యవేదిక చేపట్టిన ఆందోళనకు మద్దతు తెలుపుతున్నామని చెప్పారు. దీనిలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఏడాది క్రితం ఆగస్టు 31 అర్ధరాత్రి, సెప్టెంబర్ 1వ తేదీ నుండి కొన్ని రోజులపాటు ఇదే సెంటర్‌లో వరదల ధాటికి ప్రజలు పడవల్లో ప్రయాణించాల్సి వచ్చిందని బాబూరావు గుర్తు చేశారు. అయితే ఏడాది గడిచినా వరద ముంపు నివారణా పరిస్థితుల్లో మార్పు రాలేదన్నారు. గత సంవత్సరం వరదల సందర్భంగా ముందస్తు హెచ్చరికలు చేయటంలో ప్రభుత్వ యంత్రాంగం ఘోరంగా విఫలమైందన్నారు. బాధితులను గుర్తించడంలోనూ లోపాలు జరిగాయని, అత్యధిక మందికి నష్టపరిహారం నేటికీ అందలేదని, ఆనాడు రోజుల తరబడి కార్యాలయల చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. వరద బాధితులను ఆదుకోవటానికి మానవత్వంతో దాతలు రూ.600 కోట్లకుపైగా నాడు విరాళాలు అందించారని, అయితే ఖర్చుపై ప్రభుత్వం పారదర్శకంగా ప్రజలకు సమాచారం అందించలేదని అన్నారు. ఆహారం, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు, కొవ్వొత్తులు, అగ్గిపెట్టెలు తదితర ఖర్చుల పేరుతో కోట్లాది రూపాయలు వధా చేశారని దుయ్యబట్టారు. ఇదే క్రమంలో ప్రజలకు ఆర్థిక సహాయం చేయడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. బుడమేరు ముంపు రాకుండా శాశ్వత చర్యలపై సిఎం ఇచ్చిన హామీ ఏడాది గడిచినా ఆచరణలో అమలు కాలేదన్నారు. ముంపు నివారణ చర్యలను గాలికి వదిలేసిందని మండిపడ్డారు. రూ. 30 కోట్లతో ఒకచోట గండి పూడ్చి శాశ్వత చర్యలు పూర్తయినట్లు ప్రభుత్వం ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తూ ప్రచార ఆర్భాటానికి పూనుకుంటోందన్నారు. వరద నివారణా సహాయక శాశ్వత చర్యలకు రూ.6880 కోట్లు అందించాలని సిఎం చంద్రబాబు కేంద్రాన్ని కోరారని, అయితే ఏడాది గడిచినా కేంద్రం నుండి నయా పైసా విడుదల కాలేదని అన్నారు. విజయవాడ నగరంతోపాటు ఎన్టీఆర్, కష్ణాజిల్లాల్లో వేల కోట్ల రూపాయల మేర ఆస్తి నష్టం జరిగినా, ప్రభుత్వం మిన్నకుండటం శోచనీయమన్నారు. నేటికీ ఈ ప్రాంత ప్రజల ఆర్థికంగా కోలుకోలేదని, చివరికి అప్పుల పాలయ్యారని అఆన్నరు. మౌలిక సదుపాయాలు దెబ్బతిన్నా ప్రభుత్వం పునరుద్ధరించలేదన్నారు. బుడమేరు ముంపు నివారణకు 1964 నుండి మిత్ర కమిటీలు, అనేక నిపుణుల కమిటీలు సిఫారసులు చేసినా పాలకులు పట్టించుకోలేదని తెలిపారు. కష్ణానది తరహాలోనే బుడమేరుకు రిటైనింగ్ వాల్స్ నిర్మిస్తామని చెప్పిన మాటలు ఆచరణలో అమలు చేయలేదన్నారు. దీంతో వర్షాలు వస్తే మళ్లీ బుడమేరు భయంతో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబూ, సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు, మాట్లాడుతూ బుడమేరు ముంపు శాశ్వత నివారణా చర్యల కోసం సిపిఎం చేపట్టిన రాజీలేని పోరాటానికి అన్ని అసోసియేషన్లు, సంఘాలు, ప్రజలు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు. నాడు పడవల్లో తిరిగి హడావుడి చేసిన ముఖ్యమంత్రి ఆ తర్వాత మౌనం వహించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే దుర్గారావు, టి ప్రవీణ్, ఎం.సీతారాములు, సిహెచ్ శ్రీనివాస్, వై.సుబ్బారావు, నిజాముద్దీన్, వెంకటరెడ్డి, పీర్ సాహెబ్, ఎం.బాబురావు, స్టీఫెన్ బాబు, కష్ణయ్య పాల్గొన్నారు.

ఒక్క దరఖాస్తూ లేదు

బార్‌కి రెండు దరఖాస్తులు, మరో 12 బార్లకు ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయి. ఇలా నాలుగు కంటే తక్కువ దరఖాస్తులు వచ్చిన బార్లకు మళ్లీ లాటరీ ద్వారా కేటాయించడానికి ఇదే నోటిఫికేషన్‌కు గడువు పెంచుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. ఒక్క దరఖాస్తు కూడా దాఖలు కాని 55 బార్లకు ఎక్సైజ్ కమిషనర్ ఆదేశాల ప్రకారం మరోమారు కొత్తగా నోటిఫికేషన్ జారీ చేస్తామని వివరించారు. గీత కులాల వారి కేటగిరీలో మొత్తం నోటిఫై చేసిన 10 బార్లకుగాను అన్ని బార్లకు కలిపి 104 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంగా గెజిట్ నెంబర్లు 6, 7లకు 13 చొప్పున, అత్యల్పంగా గెజిట్ నెం.10 బార్ (కొండపల్లి)కి 6 దరఖాస్తులు వచ్చాయి. గీత కులాల వారికి కూడా గెజిట్ సీరియల్ నెంబరు ప్రకారం కలెక్టర్ జి.లక్ష్మీశ పారదర్శకంగా లాటరీ తీసి బార్లను కేటాయించారు. ఈ పది బార్లకు లాటరీ ద్వారానే మరో ఇద్దరు వ్యక్తులను రిజర్వ్డ్-1, రిజర్వ్డ్-2గా నిర్ణయించారు. బార్లు దక్కించుకున్న దరఖాస్తుదారులంతా నిర్ణయించిన ఏడాది లైసెన్సు ఫీజులో 6వ వంతు సొమ్ము ప్రభుత్వానికి చలానా రూపంలో చెల్లించాలని, సెప్టెంబర్ 1వ తేదీ నుంచి నూతన మద్యం విధానం అమలులోకి వస్తుందని అధికారులు తెలిపారు.

కృష్ణాజిల్లాలో 43 బార్లకు 112 దరఖాస్తులు

అధికారులు వీటిలో 4 బార్లను గీత కార్మికులకు కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. మొత్తం 43 బార్లకు 112 దరఖాస్తులు వచ్చినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ గంగాధరరావు తెలిపారు. అయితే మచిలీపట్నం, పెడన, తాడిగడప పరిధిలో 9 బార్లకు సింగిల్ టెండర్లు వచ్చినట్లు తెలిపారు. గీత కార్మికులకు కేటాయించిన నాలుగు బార్లకు 13 టెండర్లు వచ్చినట్లు తెలిపారు.

జనరల్ నోటీసు
మహారాజశ్రీ నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
I.A.432/2024
O.S.No.6/2024

బిట్వీన్ :
ఆకుల పార్థసారధి ...పిటీషనరు/వాది
మరియు
మూలే సుందర రామిరెడ్డి మరియు 4గురు ...రెస్పాండెంట్లు /ప్రతివాద్లు
టు :
2.వడ్డాని సురేష్ కుమార్, తండ్రి వడ్డాని మురళీ కృష్ణారావు, బ్యాంకు ఉద్యోగి, డోరునెం.41-1-16-38, కృష్ణలంక, విజయవాడ, యన్.టి.ఆర్ జిల్లా.

పై నెంబరు గల పిటీషనులో జనరల్ నోటీసును న్యూస్ పేపరు ద్వారా అందజేయవలసినదిగా పైకోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు గాన మీరు **ది.09-09-2025 ఉదయం గం.10-30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట స్వయముగా గాని వకీలు ద్వారా గాని హాజరయి మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినదిగాను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియచేయడమైనది.

పి.వి.రాఘవులు
నూజివీడు — న్యాయవాది, నూజివీడు.
తేది.26-8-25 — సెల్: 9490338075

IN THE COURT OF THE HONBLE VII ADDL.DISTRICT JUDGE (FAMILY COURT) AT ELURU W.G.DISTRICT.
IA NO.1054/2024
IN
FCOP NO.101/2023

BETWEEN:
శ్రీమతి జంగం ప్రవల్లిక @ హేమలత ... పిటీషనర్
AND
శ్రీ.జంగం కోటేశ్వరరావు ...రెస్పాండెంట్

పైన తెలిపిన నెంబరు గల పిటిషన్‌లో రెస్పాండెంట్ అయిన శ్రీ.జంగం కోటేశ్వర రావు S/o.లేటు జంగం శంకర రావు, వయస్సు 47 సం.లు, R/o.Dr.21-11-20, జాన్ టీ స్టాల్,గద్దె బాబురావు వీధి.no.6, మధుర నగర్, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా అను వారికి నోటిస్ అమలు కొరకు ది.03-9-25వ తేదీన వాయిదా ఉన్నది. సదరు వాయిదా రోజు శ్రీ ఫ్యామిలి కోర్ట్ ఏలూరు వారి ఎదుట ఉ.10.30 గంటలుకు స్వయంగా కానీ మీ ప్లీడర్ గారి ద్వారా కానీ హాజరు అయ్యి ఆక్షేపనులు తెలుపుకోగలరు. లేనియెడల వారి పరోక్షమందు పిటిషన్ సంగతులు తీర్మానించెదరు.
(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వులు ప్రకారము)

శీల.జయబాబు
ఏలూరు, — అడ్వకేట్, ఏలూరు.
తేదీ.30.08.2025. — సెల్: 9703011211

OR.5.R20
మహారాజశ్రీ నూజివీడు 15వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
O.S.6/2024

బిట్వీన్ :
ఆకుల పార్థసారధి ...వాది
మరియు
మూలే సుందర రామరెడ్డి మరియు 4గురు ...ప్రతివాద్లు
టు:
2.వడ్డాని సురేష్ కుమార్, తండ్రి వడ్డాని మురళీ కృష్ణారావు, బ్యాంకు ఉద్యోగి, డోర్‌నెం.41-1-16-38, కృష్ణలంక, విజయవాడ, యన్.టి.ఆర్.జిల్లా.

పై నెంబరు గల దావాలో ఆర్డరు 5 రూల్ 20 ప్రకారము సమను పేపరు ద్వారా అందజేయవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వులు జారీ చేసినారు. గాన **ది.09-09-2025 తేది ఉదయం 10.30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట హాజరై మీరు స్వయంగా గాని వకీలు ద్వారా గాని హాజరై ఆక్షేపణలు తెలియజేయవలసినదిగాను లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని తెలియ జేయడమైనది.

పి.వి.రాఘవులు
న్యూజివీడు — న్యాయవాది, నూజివీడు.
తేది.26-08-25 — సెల్: 9490338075

మహారాజశ్రీ 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు
ఎఫ్.డి.ఐ.ఎ.నెం.563/2024
ఓ.ఎస్.నెం.108/2013

శ్రీమతి అలా వెంకాయమ్మ ...పిటీషనరు
మరియు
1.శ్రీ అలా మణిధర్ (డైడ్)
2.శ్రీ అలా మురళీకృష్ణ అనే మురళీకృష్ణ అలా వగైరా ...రెస్పాండెంట్లు

పై నెంబరు పిటీషను, దావాలో శ్రీ కోర్టు వారి ప్రిలిమనరీ డిక్రీ ఉత్తరువులు ప్రకారం, ఆస్తి పంపకం చేసి, ఫైనల్ డిక్రీ యిప్పించవలసినదిగా కోరుతూ దాఖలు చేసినారు. సదరు పిటీషనులో 4వ రెస్పాండెంటు అయిన శ్రీమతి అలా నాగశ్రీ వైఫ్ ఆఫ్ శ్రీ మంచాల ప్రదీప్, గుణదల, విజయవాడ వారికి నోటీసు నిమిత్తం ది.10.10.2025వ తేదీ వాయిదా అయివున్నది. కాబట్టి 4వ రెస్పాండెంటు, పై తేదీని ఉదయం గం.10.30 ని॥లకు పైకోర్టు వారి ఎదుట హాజరై వారికి గల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనియెడల వారి పరోక్షమున పిటీషను తీర్మానించబడును.

యస్.వి.ఆర్.గాంధీ
ఏలూరు — అడ్వకేట్, ఏలూరు.
తేది.29.08.2024 — ఫోన్: 232927

జంక్షన్ ఇన్చార్జి సిఐగా శివప్రసాద్

ప్రజాశక్తి-గన్నవరం : బాపులపాడు మండలం హనుమాన్ జంక్షన్ ఇంఛార్జి సిఐగా బివి శివప్రసాద్ శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సత్యనారాయణ విఆర్ లోకి వెళ్లారు. గన్నవరం సిఐగా పని చేస్తున్న శివప్రసాద్కు హనుమాన్ జంక్షన్ సీఐగా ఇన్చార్జి బాధ్యతలు అప్పగిస్తూ ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు. ఈయన సమర్థవంతంగా విధులు నిర్వహిస్తూ ప్రజల మన్ననలు పొందారు. పేకాట రాయుళ్ళ, గంజాయి విక్రయాలపై గన్నవరంలో కఠినంగా వ్యవహరించారు. జంక్షన్ ప్రాంతంలో రహస్యంగా పేకాట జూదం, గంజాయి విక్రయాలు జరుగుతున్నాయని చెప్తున్నారు. అందుకే హనుమాన్ జంక్షన్ బాధ్యతలు కూడా శివప్రసాద్కు అప్పగించారని పలువురు అంటున్నారు.

సిఐ శివప్రసాద్

విఆర్లోకి ఆత్కూర్ ఎస్సై సురేష్

ఆత్కూరు ఎస్సై చావా సురేష్ విఆర్కి వెళ్లారు. కొద్దిరోజుల క్రితం గేదెల లారీని పట్టించిన వ్యవహారంలో ఆర్ఎస్ఎస్ కార్యకర్తలను స్టేషన్లో కూర్చోబెట్టి ఇబ్బంది పెట్టారనే ఫిర్యాదుపై ఆయన్ను విఆర్ కి పంపినట్లుగా తెలిసింది. ఇదే క్రమంలో హనుమాన్ జంక్షన్ సిఐ సత్యనారాయణ కూడా విఆర్లోకి పంపారట.

2న నిమ్మకూరులో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి పామర్రు : మండల పరిధి నిమ్మకూరులో నందమూరి హరికృష్ణ జయంతి సందర్భంగా ఈనెల 2న మంగళవారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో జిల్లాలోని ప్రముఖ కార్పొరేట్ హాస్పటల్స్ కి చెందిన నిపుణులైన వైద్యులు పాల్గొంటారని క్యాన్సర్ తో సహ కన్ను, గుండె, షుగర్ ,ఎముకలు, చర్మ, స్త్రీల సమస్యలకు సంబంధించిన అన్ని పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఉచితంగా అందిస్తామని తెలిపారు. వైద్య సహాయం కావలసినవారు 9032005623 ఫోన్ నెంబర్ను సంప్రదించవచ్చన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఉంగుటూరు : ఉంగుటూరు సెక్షన్లో ఉంగుటూరు సబ్ స్టేషన్ మరమ్మతుల నిమిత్తం ఆదివారం ఉదయం 8 గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు గుడివాడ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జేబీ శ్రీనివాసరావు, ఉంగుటూరు ఏఈ ఏ నాగేశ్వరరావు తెలిపారు. ఉంగుటూరు, ఎలుకపాడు, ఆముదాలపల్లి, కొయ్యగూరపాడు, గారపాడు, పొణుకుమాడు, తుట్లగుంట, నాగవరప్పాడు, వెన్నూతల, వెల్దిపాడు, తరిగోప్పల వేంపాడు ప్రాంతాల్లో సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు. వినియోగదారులందరూ గమనించి సహకరించాలని కోరారు.

లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం అని అందుకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డికే బాలాజీ హెచ్చరించారు. శనివారం మచిలీపట్నంలోని జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లాస్థాయి మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరము కనుక అట్టి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో 94 స్కానింగ్ సెంటర్లు రిజిస్టర్ కాగా అందులో 19 చోట్ల డెకాయ్ ఆపరేషన్ నిర్వహించామని,. 42 స్కాన్ సెంటర్లు తనిఖీలు చేశామని డిఎంహెచ్ఓ డాక్టర్.శర్మిష్ట కలెక్టర్ కు వివరించారు.ఈ సమావేశంలో పిసిపిఎన్డిటి అల్ట్రా సౌండ్ స్కానింగ్ సెంటర్లకు అనుమతులు ఇస్తూ తీర్మానం చేసారు. ఐదు కొత్త రిజిస్ట్రేషన్లు, రెండు రెన్యువల్స్, ఐదు మోడిఫికేషన్ కొరకు దరఖాస్తు చేయగా వాటికి అనుమతులు మంజూరు చేశామన్నారు.ఈ సమావేశంలో లెన్ట్ ఎడిజె .బి.బాబు నాయక్, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ఎన్జీవో కొర్ల సుశీల, డాక్టర్ శ్రీనిధి లు తదితరులు పాల్గొన్నారు.

ఆలోచన.. అధ్యయనం.. అనుభవం.. ఇవే భవితకు దిక్సూచి : జడ్జి

ప్రజాశక్తి-గన్నవరం : ఆలోచన, అధ్యయనం, అనుభవం.. ఈ మూడు అంశాలే విద్యార్థుల భవితకు దిక్సూచి అని గన్నవరం సివిల్ జడ్జి, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ఎం గాయత్రిబాల పేర్కొన్నారు. శనివారం పీఎం గొల్లనపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో జరిగిన న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సులో ఆమె ప్రసంగించారు. సమావేశానికి ప్రధానోపాధ్యాయులు కొల్లి సత్య జగదీశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా మెజిస్ట్రేట్ మాట్లాడుతూ ఈ వయసు విద్యార్థుల ఆలోచనలు ఎంత మంచిగా ఉంటే భవిష్యత్తు అంత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. చదువుకునే వయసులోనే పెళ్లిళ్ల చేయడం అవాంఛనీయమని, ఆరోగ్యరీత్యా, మానసిక వికాసం లేమి దృష్ట్యా.. చదువు పురోగతి రీత్యా తీవ్ర ఆటంకం కలిగిస్తాయని హెచ్చరించారు. పురుషుల గుడ్, బ్యాడ్ టచ్ ల తీరు ప్రతి బాలికా గమనించి తదనుగుణంగా రక్షణ చర్యలు, తల్లిదండ్రుల సహాయం తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్లు మంచికి మాత్రమే, అంటే అధ్యయనానికి, విజ్ఞాన వికాసాలకు ఉపయోగించాలని సూచించారు. చదువు విజ్ఞానాన్ని, ఉన్నత వ్యక్తిత్వాన్ని, ప్రాపంచిక దృష్టిని అలవరుస్తుందని, జీవితాన్ని కూడా తీర్చి దిద్దుతుందని చెప్పారు. ' అమ్మపేరిట ' ఒక మొక్కను నాటి... పర్యావరణహితమైన మొక్కలను ప్రతి ఒక్కరూ నాటాలని సూచించారు. సభలో మెజిస్ట్రేటు గాయత్రి, ఎస్ఐ కిషోర్ కి పూర్వవిద్యార్థులు గ్రామస్తులు, ఉపాధ్యాయులు శాలువ కప్పి సత్కరించారు. గ్రామ ఉపసర్పంచ్ యనమదల సుబ్బారావు పూర్వ విద్యార్థులు ఉడుతా రామకృష్ణ, యనమదల సతీష్ బాబు, గణపవరపు వెంకయ్య, పడమటి నరేష్, న్యాయవాది వేణు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్జి గాయత్రిబాల

సిఐటియు మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చల్లపల్లి : స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆశా వర్కర్ల సమావేశం నెరుసు రమ్యశ్రీ అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ధనశ్రీ మాట్లాడుతూ ఆశా వర్కర్ల పోరాటాల ఫలితంగా ఇన్సూరెన్స్, మెటర్నటీ లీవ్, వయోపరిమితి పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలను పరిష్కరించుకున్నామన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే కనీస వేతనాలు అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించకపోతే సంఘటిత పోరాటాలకు సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. డిసెంబర్ 31, జనవరి 1, 2,3,4 తేదీల్లో విశాఖపట్నంలో జరిగే అఖిల భారత సిఐటి మహాసభలు జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటి మండల కన్వీనర్ మహమ్మద్ కరిముల్లా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ధనశ్రీ

విఎన్పురంలో సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం లోని సమస్యలు పరిష్కరించాలని సిపిఎం నాయకులు మల్లంపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల నుంచి సంతకాలు సేకరించి, సచివాలయ సిబ్బందికి మెమోరాండం సమర్పించారు. ఆంజనేయులు మాట్లాడుతూ ముఖ్యంగా రాత్రిపూట లైట్లు వెలగడం లేదని చెప్పారు. దీనితో రాత్రి వేళల్లో రోడ్లపైకి పాములు రావడం వల్ల బయటకు రావాలంటే భయమేస్తుందన్నారు. రోడ్డుకు అడ్డంగా వేసిన మట్టిని తొలగించాలని కోరారు. పగిలిన పైపులైన్లను యుద్ధ ప్రాతిపదికన మరామ్మత్తులు చేసి వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సూరగాని సాంబశివరావు, సిపిఎం పార్టీ నాయకులు రామకృష్ణ, మిరప నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, షకీరా రాములమ్మ పాల్గొన్నారు.

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు గడువు పొడిగింపు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : ఏపీ ఎస్ఆర్టిసికి చెందిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ పాఠశాలలో హెచ్ఎంవి డ్రైవింగ్ శిక్షణకు కృష్ణా జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలు దరఖాస్తు చేసుకునే గడువు తేది 1 సెప్టెంబర్ నుండి 7 సెప్టెంబర్ తేది వరకు పొడిగించినట్లు కృష్ణా జిల్లా ఎస్.సి కార్పొరేషన్, ఇంచార్జి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ షాహిద్ బాబు షేక్, ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు పూర్తి చేసిన దరఖాస్తుకు ఎల్ఎంవి లైసెన్స్, హెవీ డ్రైవింగ్ ,ఎల్ ఎల్ ఆర్ పత్రాలను జత చేసి కృష్ణాజిల్లా మచిలీపట్నం కలెక్టరేట్లో వున్న ఎస్సి కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఇతర వివరాలకు 9652057244 నెంబరును సంప్రదించాలన్నారు.

రైలు కిందపడి యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి-గన్నవరం : సరైన ఉద్యోగం లేదని నిరాశ చెందిన ఓ యువకుడు రైలు కింద పడి బలవన్మరణం చెందాడు. ఈ ఘటన మండలంలోని పురుషోత్తపట్నం రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంకు చెందిన గుజ్జు బాలాజీరెడ్డి(24) తల్లితో కలిసి విజయవాడ వచ్చి రామలింగేశ్వర నగర్ లో ఉంటున్నారు. బాలాజీ రెడ్డి బెంజ్ సర్కిల్ సమీపంలోని బ్లింకిట్లో రైడర్ గా పనిచేస్తున్నాడు. ఈ ఉద్యోగంలో సంతృప్తి లేకపోవడంతో పట్నం రైల్వే గేట్ దగ్గరకొచ్చి ఆత్మహత్య కు ప్రయత్నించగా రైల్వే సిబ్బంది గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు అదుపులోకి తీసుకొనగా అప్పటికే పుల్లుగా మద్యం సేవించి ఉన్నాడు. అతనిని పోలీస్ స్టేషన్ కు తీసుకొచ్చే ప్రయత్నం చేయగా పారిపోయాడు. ఆ తర్వాత రాత్రి 11 గంటల సమయంలో రైలు కింద పడి బలవన్మరణం చెందాడు. పలక్ నామా సూపర్ ఫాస్ట్ డ్రైవర్ చూసి స్టేషన్ మాస్టర్కు సమాచారం ఇచ్చాడు. రైల్వే పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తీసుకువెళ్లారు.

జుజ్జవరంలో పోలీసుల 'పల్లెనిద్ర'

ప్రజాశక్తి-పామర్రు : గ్రామప్రజల్లో చట్టపరమైన సమస్యలను పరిష్కరించి వారితో సత్సంబంధాలు పెంపొందించేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పామర్రు సర్కిల్ ఇన్స్పెక్టర్ శుభాకర్ తెలిపారు. మండల పరిధి జుజ్జవరంలో ఎస్సై వి.రాజేంద్రప్రసాద్ తో కలిసి పల్లెనిద్ర కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మమేకమై చట్టపరమైన అంశాల పట్ల అవగాహన కల్పించారు. గంజాయి వంటి ప్రమాదకర దురవ్యసనాలకు యువత దూరంగా ఉండాలని, గంజాయి అమ్మిన, కొనుగోలు చేసినా, రవాణా చేసినా చట్టపరంగా కఠినమైన చర్యలు ఉంటాయని గ్రామస్తులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రైటర్ శివయ్య పాల్గొన్నారు.

జూనియర్ కళాశాలలో తనిఖీ

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ప్రభుత్వ జూనియర్ కళాశాలను డిఐఈఓ సరళ కుమారి శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజన పథకాన్ని తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కళాశాల అడ్మిషన్ రికార్డులు, ఆర్థిక రికార్డులను పరిశీలించారు. అనంతరం అధ్యాపకులు కార్యాలయం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కళాశాల ఉత్తీర్ణతలో జిల్లాలో మొదటి రెండు స్థానాలలో కొనసాగుతున్నందున తిరిగి అదే స్థానాలను సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని సూచించారు. అధ్యాపకులు విధుల పట్ల అలసత్వం వహించరాదని సరళ కుమారి సూచించారు. ఈ సందర్భంగా డిఐఈఓ ను కళాశాల అధ్యాపకులు సిబ్బంది సత్కరించారు. కళాశాల ప్రిన్సిపాల్ దొరబాబు, అధ్యాపకులు పాల్గొన్నారు.

బిహెచ్ఇఎల్కు స్కోప్ ఎమినెన్స్ అవార్డు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : బిహెచ్ఈఎల్ సంస్థ ఆర్అండ్డీ, టెక్నాలజీ డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్ విభాగంలో 2022-23 సంవత్సరానికి స్కోప్ ఎమినెన్స్ అవార్డును గెలుచుకుంది. ఈ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా బిహెచ్ఇఎల్ సిఎండి కె.సదాశివమూర్తి, బిహెచ్ఇఎల్ డైరెక్టర్ ఎస్.ఎం.రామనాథన్లకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమక్షంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో బోర్డులోని డైరెక్టర్లు, డైరెక్టర్ (హెచ్ ఆర్) కృష్ణ కుమార్ ఠాకూర్, డైరెక్టర్ (పవర్) తాజిందర్ గుప్తా, డైరెక్టర్ బని వర్మ పాల్గొన్నారు.

అన్నదానానికి విరాళం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో జరుగుతున్న నిత్యాన్నదాన పథకానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన లంక పాండురంగారావు, సామ్రాజ్యం దంపతులు, కుమారులు రూ.50,116 విరాళంగా అందజేశారు. వారితో ఆలయ అర్చకులు తిరునగిరి రామకృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు.

కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

తిరుమల తిరుపతి దేవస్థానంలోని లడ్డూ, ప్రసాదాల తయారీ విభాగంలో పని చేస్తున్న బ్రాహ్మణులను వెంటనే పర్మినెంట్ చేయడమే కాకుండా వారికి అవసరమైన ఆరోగ్య బీమాను తక్షణమే కల్పించాలని ధార్మిక పరివార్ అండ్ బ్రాహ్మణ సంక్షేమ వేదిక వ్యవస్థాపకులు బాల శ్రీనివాస్, ధార్మిక పరివార్ జాతీయ అధ్యక్షులు వివి రామారావు డిమాండ్ చేశారు. గాంధీనగర్‌లోని ఓ హోటల్‌లో వారు విలేకరులతో మాట్లాడుతూ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ధార్మిక పరివార్, బ్రాహ్మణ సంక్షేమ వేదిక ఆధ్వర్యంలో విజయవాడలోని సత్యనారాయణపురంలో సెప్టెంబర్ 14న 146 నదీ జలాలతో మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బ్రాహ్మణుల సమస్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రితో పాటు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌ను కలిసి విజ్ఞాన పత్రాన్ని అందజేసి సమస్యలను పరిష్కారించాలని కోరుతామన్నారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలి

• శారద కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకల్లో వక్తలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థుల కేరింతలు .. ఆటపాటలతో విజయవాడ గాంధీనగర్‌లోని శారద జూనియర్ కళాశాల ఫ్రెషర్ డే వేడుకలు శనివారం సాయంత్రం కళాశాల ఆవరణలో ఉత్సాహాభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శారద ఎడ్యుకేషనల్ సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్.వి.వర ప్రసాద్ మాట్లాడుతూ, విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని నిరంతరం కృషి చేయాలన్నారు. శారద జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్ మాట్లాడుతూ, శారద కళాశాల విద్యార్థులకు కమ్యూనికేషన్ పెంపొందించడంలో విశేషంగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగేశ్వర శర్మ, కో ఆర్డినేటర్ సత్యానంద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రెట్టించిన ఉత్సాహంతో ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా అలరించాయి.

వైసిపి రాష్ట్ర వాలంటీర్స్ విభాగం సహాయ కార్యదర్శిగా రత్నకుమారి

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

వైసిపి రాష్ట్ర వాలంటీర్స్ విభాగం సహాయ కార్యదర్శిగా నియమితులైన మద్దా రత్నకుమారి శనివారం స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయంలో మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావును కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మద్దా రత్నకుమారిని వెలంపల్లి శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.

బుడమేరు ముంపు శాశ్వత నివారణ చర్యలు చేపట్టాలి

• సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

విజయవాడ, వైఎస్ఆర్ కాలనీ ముంపు నివారణ చర్యలు చేపట్టడంలో పాలకుల వైఫల్యం చెందారని సిపిఎం పశ్చిమ నగర కార్యదర్శి బోయి సత్యబాబు విమర్శించారు. బుడమేరు ముంపు బారిన పడి ఏడాది అవుతున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టకుండా నిర్లక్ష్యం వహించడం అన్యాయం అన్నారు. బుడమేరు ముంపు శాశ్వత నివారణకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైయస్సార్ కాలనీ వాసులతో కలిసి శనివారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ.. బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. కార్పొరేట్ కంపెనీలకు రూ.లక్షల కోట్లు ప్రజాధనాన్ని దోచి పెట్టేందుకు ప్రయత్నిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలాది మంది ప్రజల ప్రాణాలు, ఆస్తులను రక్షించేందుకు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు నిధులను ఎందుకు కేటాయించరని ప్రశ్నించారు.సెప్టెంబర్ ఒకటో తేదీ నాటికి బుడమేరు ముంపు నివారణకు శాశ్వత చర్యలపై ముఖ్యమంత్రి శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 1న కలెక్టర్ కార్యాలయానికి వరద ముంపు బాధితుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రాలు ఇచ్చేందుకు ప్రజలు కలిసి రావాలని కోరారు. వైయస్సార్ కాలనీ సిపిఎం కమిటీ నాయకులు కె రవి, ఎ శ్రీనివాస్, విజయదుర్గ, పరమేశ్వరరావు, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాలపై దాడులు

ప్రజాశక్తి - తిరువూరు

జిఎస్‌టి ఎగవేసి వ్యాపారాలు నిర్వహిస్తున్న తిరువూరులోని పలు దుకాణాలపై అధికారులు శనివారం దాడులు నిర్వహించారు. ఎలక్ట్రానిక్, మొబైల్స్ దుకాణాల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు జరిగినట్లు గుర్తించిన అధికారులు ఆయా షాపుల్లోని రికార్డులను తనిఖీ చేశారు. తిరువూరు సినిమాహాల్స్ సెంటర్, రాజస్థాన్ సెంటర్లలోని దుకాణాల్లో 10 గంటల పాటు ఈ తనిఖీలు నిర్వహించారు. పన్నులు చెల్లించని ఎలక్ట్రానిక్ ఉపకరణాలను అధికారులు సీజ్ చేశారు.

కొండపల్లి అభివృద్ధికి సహకరించండి

• పర్యాటక శాఖ మంత్రికి జనసేన నేతల వినతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

పర్యాటక కేంద్రమైన కొండపల్లిలో పర్యటించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్‌ను జనసేన పార్టీ ఉమ్మడి కృష్ణా జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, ప్రోగ్రామ్ కమిటీ నాయకులు పురమా సతీష్ కుమార్ కోరారు. మంత్రి కందుల దుర్గేష్‌ను జనసేన పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యాటక కేంద్రంగా ఉన్న కొండపల్లి ఖిల్లా, కొయ్య బొమ్మలు, పవిత్ర సంగమం విశిష్టతను మంత్రికి వివరించారు. పర్యాటకులకు నచ్చేలా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేయాలని కోరారు. మంత్రిని కలిసిన వారిలో జనసేన పార్టీ మైలవరం మండల ఉపాధ్యక్షుడు పడిగల ఉదయ్, ప్రధాన కార్యదర్శి ఆకుతోట ఈశ్వర్, నాగరాజు ఉన్నారు.

స్వయం సహాయక సంఘాలకు రుణాలు

• పీపుల్స్ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ చైర్మన్ ఎల్లారావు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

పీపుల్స్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ 12వ సర్వసభ్య సమావేశం లయోలా ఆడిటోరియంలో శనివారం ఘనంగా జరిగింది. సమావేశానికి ముందు చైర్మన్ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కార్యకలాపాలపై నివేదికను సమర్పించారు. అనంతరం చైర్మన్ ఎల్లారావు మాట్లాడుతూ '25 మందితో ప్రారంభమైన ఈ సొసైటీ నేడు 72 వేల మంది సభ్యులతో ముందుకు సాగుతోంది" అని తెలిపారు. "సంస్థ ఎప్పటికప్పుడు లాభాలతో ముందుకు వెళ్తోందని ప్రస్తుతం ఉన్న సభ్యుల్లో 60 శాతం మంది పేద, బడుగు వర్గాల మహిళలే అన్నారు. వీరికి రుణాలు ఎక్కువగా అందించామని భవిష్యత్తులో సభ్యుల సంఖ్యను లక్షకు పెంచడమే మా లక్ష్యం" అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో సొసైటీ రూ.2 కోట్ల 97 లక్షల లాభం సాధించిందని తెలిపారు. త్వరలో మరిన్ని శాఖలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. సొసైటీ వ్యవస్థాపక చైర్మన్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ బ్యాంకు పుష్కరకాలంగా అభివృద్ధి చెందిందని వెల్లడించారు. ఈ అభివృద్ధికి పేద, మధ్యతరగతి మహిళలే కారణమని పేర్కొన్నారు.

కాణిపాకం వరసిద్ధి వినాయకునికి పట్టు వస్త్రాలు సమర్పణ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

బ్రహ్మోత్సవాల సందర్భంగా కాణిపాకం వరసిద్ధి వినాయకునికి విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం నుండి పట్టు వస్త్రాలు సమర్పించారు. శనివారం దేవస్థానం కార్యనిర్వాహణాధికారి వికె శీనా నాయక్, ప్రధాన అర్చకులు ఎల్. దుర్గా ప్రసాద్ ఆధ్వర్యంలో వినాయకునికి వస్త్రాలు సమర్పించారు. కాణిపాకం దేవస్థానం ఈవో పెంచల కిషోర్ విజయవాడ నుండి వచ్చిన బృందాన్ని మేళతాళాలతో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి. రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ సి హెచ్ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ కే. గంగాధర్, వైదిక కమిటీ సభ్యులు శ్రీధర్ శర్మ, పాల్గొన్నారు.

మహిళలకు రక్షణ కల్పనలో ప్రభుత్వాలు విఫలం : ఐద్వా

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని 28వ డివిజన్ ఐద్వా మహాసభ బిఆర్‌టి ఎస్ రోడ్డు నందూరి ప్రసాదరావు శ్రామిక భవన్‌లో శనివారం జరిగింది. మహాసభ ముందుగా ఐద్వా జెండా ఆవిష్కరణ జరిగింది. మహాసభ సందర్భంగా పది మందితో డివిజన్ నూతన కమిటీ ఏర్పడింది. కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చంద్రకళ, లక్ష్మీ దుర్గ ఎన్నిక కాగా, ఉపాధ్యక్షులుగా లక్ష్మీ, కోశాధికారిగా దేవి, స్వాతి, రాజి, వెంకటలక్ష్మి, ఉష, దీపిక సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐద్వా సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి యూన్నీరాణి మాట్లాడుతూ...స్థానికంగా మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నూతన కమిటీ పని చేయాలని కోరారు. నేడు మహిళలు చదువుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న తరుణంలో, మహిళలు ఇంటా బయట కూడా వేధింపులకు, అత్యాచారాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రక్షణ కల్పించాల్సిన ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదని అన్నారు. చట్టాల అమల్లో లోపాలు ఉన్నాయని అన్నారు. మహిళలకు ఉపాధి అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన మహిళా సాధి కారత సాధ్యపడుతుందని అన్నారు.

'ఫ్రం క్యాంపస్ టు కార్పొరేట్' అంశంపై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

విజయవాడ వన్‌టౌన్‌లోని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలో శనివారం ఎంబిఏ విద్యార్థుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల పూర్వ విద్యార్థిని మేఘనా రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. ఫ్రం క్యాంపస్ టు కార్పొరేట్ అనే అంశంపై ఆమె విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థి దశ నుండి కార్పొరేట్ రంగానికి మారే క్రమంలో అవసరమయ్యే నైపుణ్యాలు, కెరీర్లో విజయాన్ని సాధించడానికి తీసుకోవలసిన చర్యలపై ఆమె విలువైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ డాక్టర్ సిఏ చిట్టా అమర్ సుధీర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శరవణ కుమార్, హాజరయ్యారు.

హిందూ హైస్కూల్లో ఘనంగా క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి - విజయవాడ సిటీ

తెలుగు వారంతా తెలుగులోనే తమ దైనందిన వ్యవహారాలు నడుపుకొని తెలుగు వారిగా జీవించినప్పుడే గిడుగు రామమూర్తి పంతులు ఆత్మకు శాంతి లభిస్తుందని తెలుగు రిసోర్స్ పర్సన్ జూపూడి రామకృష్ణ అన్నారు. పాతబస్తీలోని ఎస్‌కెపివి హిందూ హైస్కూల్‌లో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలు మాట్లాడుకునే భాషలోనే పాఠ్య పుస్తకాలతో సహ భాషకు సంబంధించిన అన్ని వ్యవహారాలు సాగాలని తన జీవితపు చివరి శ్వాస వరకు గిడుగు రామ్మూర్తి కృషి చేశారని తెలిపారు. పాఠశాల కార్యదర్శి కెఎల్‌వి మోహనరావు మాట్లాడుతూ ప్రజల భాష కోసం పరితపించిన పుణ్యజీవిగా గిడుగును అభివర్ణించారు.

సత్వర సేవలకు విస్తరించిన ఫ్లిప్‌కార్ట్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

స్వదేశీ ఇ కామర్స్ మార్కెట్‌ప్లేస్ అయిన ఫ్లిప్‌కార్ట్, డెలివరీ సేవలను విస్తరించిందని, దీనితో వినియోగదారులకు సత్వరమే సేవలు అందుతాయని ఫ్లిప్ కార్ట్ హెడ్ హేమంత్ బద్రి తెలిపారు . నగరంలోని ఫ్లిప్ కార్ట్ స్టోర్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. ఫ్లిప్‌కార్ట్ తమ ప్రాంతీయ కార్యకలాపాలను మరింతగా విస్తరిస్తున్నట్లు ఫ్లిప్కార్ట్ హెడ్ హేమంత్ బద్రి తెలిపారు. .

పింఛన్ల తొలగింపుపై ఆగ్రహం

• అర్హత ఉన్నా తీసివేతపై వికలాంగుల మండిపాటు

ఆందోళన చేస్తున్న వికలాంగులు (ఫైల్)

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : కూటమి ప్రభుత్వం తొలి విడతగా వికలాంగ, ఆరోగ్య పెన్షన్ల తొలగింపుపై కన్నేసింది. రీవేరిఫికేషన్, రీఅసెస్‌మెంట్ పేరిట వికలాంగులంతా మరోసారి వైద్యుల వద్దకు వెళ్లి సదరం సర్టిఫికెట్ చేయించుకోవాలని షరతు పెట్టింది. ఇప్పుడు వైకల్యం శాతం 40 కంటే తగ్గిందన్న సాకుతో చాలా మంది పింఛన్లను తొలగిస్తున్నారు. వికలాంగులను మానవతా దృక్పథంతో ఆదుకోవాల్సింది పోయి, వారి బతుకులతో కూటమి ఆటలాడుకుంటోందని పలువురు వికలాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అప్పుడు అర్హులు.. ఇప్పుడు అనర్హులుగా ఎందుకయ్యారని నిలదీస్తున్నారు.గతంలో అర్హత సాధించి, ఇప్పుడు అర్హత లేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. అప్పుడు, ఇప్పుడూ రెండు సార్లూ తనిఖీలు చేసింది వైద్యులే కదా... ఇప్పుడు అంగవైకల్యం తగ్గిందని ధృవీకరిస్తున్న ఈ డాక్టర్లది తప్పా.. లేకపోతే అప్పుడు ఇచ్చిన వైద్యులది తప్పా? అని వికలాంగులు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి పింఛన్లు తీసుకుంటున్న వారిని ఒక్కసారిగా అనర్హులుగా ప్రకటించడం న్యాయమా అంటూ వికలాంగులు పోరుబాట పట్టి ధ్వజమెత్తుతున్నారు. ప్రభుత్వం పింఛన్లు సొమ్ము పెంచింది... కాబట్టే పింఛదార్ల సంఖ్యను తగ్గించుకోవడానికే ఈ ఎత్తును వేశారా అని నిలదీస్తున్నారు. ప్రభుత్వ పింఛన్ల అన్నింటిలోనూ ఇదే కోత కూటమి ప్రభుత్వం విధిస్తోందని ప్రజల నుంచే బహిరంగంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే తొలగించిన వికలాంగుల పింఛన్లను ఇచ్చేందుకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చాయని డీఆర్‌డీఏ అధికారులు చెబుతున్నారు.ఇది ఎంతవరకు సాధ్యమో మొదటి తేదీ తర్వాతే తెలుస్తుందని పలువురు వికలాంగులు అంటున్నారు.

పింఛను పోయిందని పురుగులమందు తాగిన వికలాంగుడు

గుడ్లవల్లేరు మండలం కౌతవరం గ్రామానికి చెందిన బంటు నాగరాజు అనే వికలాంగుడు కాళ్లు, నడుము లేక ఏళ్ల తరబడి మంచంలోనే ఉంటూ...పింఛను తీసుకుంటున్నారు. పింఛనును ఇటీవల తొలగించారు. పింఛను పోయిందని మనస్థాపంతో పురుగుల మందును సేవించాడు. విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతూ చికిత్స పొందుతున్నాడు.

ఆర్థిక భద్రత కల్పించాలి

వికలాంగులకు ఆర్థిక భద్రత కల్పించాలని గుడ్లవల్లేరు మండలం మామిడికోళ్లకు చెందిన వైఎస్సార్ సీపీ దివ్యాంగుల సెల్ స్టేట్ కన్వీనర్ బందెల కిరణ్‌రాజ్ కోరారు. వికలాంగులు, వయోవద్ధులు, హిజ్రాల, స్త్రీ శిశు సంక్షేమ రాష్ట్ర డైరెక్టర్ ప్రకాష్‌రెడ్డిని కలిసి రాష్ట్ర వ్యాప్తంగా వికలాంగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య పెన్షన్ తొలగింపు అని వినతి పత్రాన్ని ఇటీవల కిరణ్‌రాజ్ అందించారు. రీ వెరిఫికేషన్ ప్రక్రియ పర్సంటేజ్‌ల తగ్గింపు తదితర సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ విషయమై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరారు.

కంటిచూపు లేకపోయినా తీసేశారు
లుక్కా రెడ్డి వెంకయ్య, చింతలగుంట

ఒక కన్ను అసలు కనబడదు. ఉన్న ఒక్క కంటి చూపుతోనే పగలు ఆటో తోలుకుంటూ జీవిస్తున్నాను. తనకు వచ్చే వికలాంగ పింఛను కుటుంబానికా ఆధారం. దానికి తీసేశారు. ఆటోకు కిరాయాలు రాక...పింఛను పోయి కుటుంబమంతా దిక్కు తోచని స్థితిలోకి వెళ్లింది.

వేళ్లు లేక...పింఛను రాక...
కొండా రాజేష్, గుడ్లవల్లేరు

చేతికి వేళ్లు లేకపోయినా... కనబడని ప్రభుత్వం పింఛనును తొలగించింది. కనీసం వద్ధాప్యంలో ఉన్నామన్న దయ కూడా లేకుండా పింఛనును ఎలా తొలగిస్తారు. బిడ్డలు ఎంత చూసినా...కనీసం ఈ వయసులో వైద్యంతో పాటు మందులకు వాడుకునే పింఛనును హఠాత్తుగా తొలగిస్తే ఎలా..? ఈ వయసులో ఎవరు సాయం చేస్తారు. ఈ ప్రభుత్వానికి చేతులు, కాళ్లు లేనివారే కనబడటం లేదు.

కృష్ణా జిల్లా ఇన్చార్జి డిఎంహెచ్‌ఒగా అంబటి వెంకటరావు

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా ఇంఛార్జి వైద్య, ఆరోగ్య అధికారిగా డాక్టర్ అంబటి వెంకటరావు నియమితులయ్యారు. ప్రస్తుతం కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణిగా ఉన్న డా.సిహెచ్ శర్మిష్ట ఆగస్ట్ 31న పదవి విరమణ చేయనుండడంతో టీబీ, ఎయిడ్స్, కుష్ఠ వ్యాధి నివారణాది ,కారిగా విధులు నిర్వహిస్తున్న డా. అంబటి వెంకటరావుకు కృష్ణా జిల్లా ఇంఛార్జి వైద్య, ఆరోగ్య అధికారిగా పూర్తి అధనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

బిసి సంక్షేమ శాఖ సహాయ అధికారిగా హనుమ

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మచిలీపట్నం డివిజనల్ సహాయ అధికారిగా ఎస్.హనుమ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మొవ్వలో వసతి గృహ సంక్షేమ శాఖాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న హనుమ సహాయ డివిజనల్ అధికారిగా పదోన్నతి రావడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు. తొలుత జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి.రమేష్ ను మర్యాద పూర్వకంగా కలసి అనంతరం బాధ్యతలు చేపట్టారు.

లక్ష్య సాధనకు నిరంతరం ప్రయత్నించాలి

● జెవివి ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రేరణ తరగతులు

మాట్లాడుతున్న డాక్టర్ బ్రహ్మారెడ్డి

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ ఎస్వీఎల్ క్రాంతి జూనియర్ డిగ్రీ కళాశాలలో విద్యార్థినీ విద్యార్థులకు 'గెలవడానికి మాకు ప్రపంచం ఉంది' అనే పేరుతో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రేరణ తరగతులు నిర్వహించారు. శనివారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో జే వి.వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేజే చంద్రరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆసంస్థ వ్యవస్థాపకులు, ప్రధాన వక్త డాక్టర్ వి బ్రహ్మారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి విద్యార్థి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. ఎంతో మంది పేదరికంలో పుట్టి లక్ష్యాన్ని పెట్టుకుని సైంటిస్టులుగా, ఐఏఎస్, ఐపీఎస్లుగా ఉన్నతమైన ఉద్యోగాల పొంది సమాజంలో గౌరవంగా జీవిస్తూ సమాజానికి సేవ చేస్తున్నారన్నారు. మీరు కూడా ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని సాధించి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ డి ఉమామహేశ్వరరావు, బి విశ్వనాథ్, పి రమేష్ బాబు, జీవీ రంగారెడ్డి, కే అరుణాచలం, ఎం రామకష్ణ పాల్గొని వారి ప్రేరణ తరగతులతో విద్యార్థులను ఉత్తేజపరిచారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎన్వి నాగేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

డిఎస్‌సి సర్టిఫికెట్ల పరిశీలన పూర్తి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : డీఎస్సీ-2025 ఉపాధ్యాయ నియామకాలకు సంబంధించి కాల్ లెటర్లు అందుకున్న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో శనివారంతో పూర్తయింది. మూడో రోజు శనివారం వరకు జరిగిన ఈ పరిశీలనలో మొత్తం 1198 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు వందశాతం పూర్తిగా పరిశీలించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి పివిజె రామారావు తెలిపారు. మొదటి, రెండవ రోజు గైర్హాజరైన అభ్యర్థులు శనివారం హాజరై పరిశీలన పూర్తి చేసుకున్నారన్నారు. ఇకపై అభ్యర్థులకు విద్యాశాఖ నుంచి కొత్తగా కాల్ లెటర్లు జారీ అయిన వారికి కూడా సర్టిఫికెట్ల పరిశీలన కూడా జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోనే జరగనున్నట్లు డిఈఓ వెల్లడించారు.

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

యోగా ఆరోగ్య ప్రదాయిని

● కెయు ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : యోగా సాధన వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా శనివారం యోగా ద్వారా వ్యక్తిత్వ వికాసం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచ్ఛ్వాస, నిచ్వాస లో అధీనంలో ఉంటే మనస్సు అధీనంలో ఉన్నట్లేనని వివరించారు. విద్యార్థులు ముఖ్యంగా యువత యోగా సాధన చేయడం వల్ల భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందన్నారు. కష్ణా విశ్వవిద్యాలయంలో ఈ ఏడాది నుండి యోగాలో సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. వికసిత భారత్ 2047 నోడల్ అధికారి డా ఎల్. సుశీల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెక్టర్ ఆచార్య ఎంవి. బసవేశ్వరరావు, యోగా గురువు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. అనంతరం విద్యార్థుల చే యోగ ఆసనాలు నిర్వహించారు.

ఆర్‌ఎస్‌కెల ద్వారా ఎరువులు అందించాలని వినతి

ప్రజాశక్తి-పామర్రు : ప్రభుత్వం రైతు సేవా కేంద్రాల ద్వారా రైతులకు యూరియా అందించాలని ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పంచకర్ల రంగారావు అన్నారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గోపాల్ రావుకి స్థానిక రైతులతో కలిసి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పామర్రు మండలంలో పిఎసి ఎస్‌లు తక్కువగా ఉండటం వల్ల అన్ని గ్రామాలల్లోని రైతులకు ఎరువులు సక్రమంగా అందడం లేదని, దాదాపు ప్రతి గ్రామంలోనూ రైతా సేవా కేంద్రాలు ఉన్నాయి కాబట్టి వాటి ద్వారా అయితే అన్ని గ్రామాల రైతులకు ఎరువును సులభంగా అందించవచ్చని సూచించారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై, రెండు నెలలు అవుతున్నా సకాలంలో, సక్రమమైన పద్ధతిలో యూరియా అందించకపోవడం రైతాంగం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం, చేతకానితనం కనిపిస్తుందని అన్నారు. డెల్టాలో వరి ఇప్పటికే చిరు పొట్ట దశలోకి వచ్చిందని, ఈ సమయంలో యూరియా వెయ్యకపోతే దిగుబడి తగ్గిపోతుందని ఆయన ఆందోళన చెందారు. యూరియా పిఎసిఎస్ లలో లేకపోవడం వలన బయట మార్కెట్లో ఎక్కువ రేటుకు కొనవలసి వస్తుందని, ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూరియా అందరికీ అందించాలని ఆయన డిమాండ్ చేశారు. యూరియా సొసైటీలకు వచ్చినా, అది సన్న, చిన్న కారు రైతులకు, కౌలు రైతులకు అందటం లేదని దీనితో బయట షాపుల వద్ద ఎక్కువ ధరకు కొనవలసి వస్తుందని ,లేదా అవసరం లేని ఎరువులు అంటగడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతుల సంఘం మండల కార్యదర్శి కే.లక్ష్మణరావు, రైతులు జువ్వనపూడి చందు, అశోక్,ప్రజా సంఘాల నాయకులు ఓ.గంగాధర్ ప్రసాద్ పాల్గొన్నారు.

డిటికి వినతిపత్రం అందిస్తున్న కౌలు రైతు సంఘం నాయకులు

అన్నసమారాధన

ప్రజాశక్తి- మోపిదేవి : చవితి ఉత్సవాలు సమిష్టి భావన పెంపొందిస్తాయని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. మండలి వెంకట్రామ్ మోపిదేవి మండలం కొక్కిలిగడ్డలో గణపతి నవరాత్రుల సందర్భంగా చవితి పందిరిలో గణనాధుని దర్శించుకుని పూజలు చేశారు. అనంతరం భారీ అన్నసమారాధన ప్రారంభించారు. జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, సర్పంచ్ దిడ్ల జానకీ రాంబాబు, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల రాణి, ఎస్ఐ సత్యనారాయణ తదితరులు

చదువుతోపాటు క్రీడలూ అవసరం

ప్రజాశక్తి-మైలవరం

చదువుతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని లక్కిరెడ్డి అనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఇల్లా రవి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శారీరక, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయన్నారు. వైస్ ప్రిన్సిపల్ రంగారావు మాట్లాడుతూ క్రీడలను ప్రాథమిక విద్యలో భాగంగా చేయాలని, అలా చేయటం వలన చిన్న తరగతుల నుండి మంచి క్రీడాకారులు తయారవుతారని తద్వారా రాష్ట్రానికి దేశానికి ఎంతో పేరు తీసుకు వస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ మేజర్ మన్నె స్వామి, పాల్గొన్నారు.

నేడు యుటిఎఫ్ మధ్యంతర కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి -మైలవరం

యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా మధ్యంతర కౌన్సిల్ సమావేశం ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో జరుగుతుందని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె గంగరాజు, వాడపల్లి వసంతరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ శాసనమండలి సభ్యులు కెఎస్ లక్ష్మణరావు, బి నాగేశ్వరరావు, యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్ఎస్ ప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మనోహర్ కుమార్, జిల్లాకు సంబంధించిన ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. ఈ సమావేశంలో నేటి విద్యారంగ పరిస్థితుల గురించి, విద్యారంగ పరిరక్షణకు భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాల గురించి చర్చించడం జరుగుతుందని తెలిపారు.

కార్మికుల సమస్యలపై పోరాటం : సిఐటియు

ప్రజాశక్తి-వత్సవాయి

ప్రభుత్వం అనుసరిస్తోన్న కార్మిక వ్యతిరేక విధానలను ఐక్యంగా ప్రతిఘటించాలని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎ కమల తెలిపారు. వత్సవాయిలోని శ్రీ వాసవి కళ్యాణ మండపంలో సెల్లకల్లు ప్రాజెక్టు యూనియన్ నాయకురాలు తాళ్లూరి మధు కుమారి అధ్యక్షతన సిఐటియు ఎనిమిదవ మహాసభ శనివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్‌వాడీ, ఆశా, పంచాయతీ కార్మికులు, ముఠా కార్మికులు, ఆటో, కార్మిక మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. అనంతరం సిఐటియు నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.కన్వీనర్ గా బి.రాము, కో కన్వీనర్‌గా టి మధు కుమారి, కో కన్వీనర్ జి.నాగేశ్వరి, సభ్యులుగా ఆర్.దేవయ్య ఎ.ఈశ్వరమ్మ, కె.లీలావతి, షేక్ నాగుల్ మీరా, పి.విశాలాక్షి, జె.శ్రీను, జె.సునీత, కె.శ్రీలక్ష్మిలను ఎన్నుకున్నారు.

పెనుగంచిప్రోలు దేవస్థానానికి విరాళం

ప్రజాశక్తి-వత్సవాయి

మండల కేంద్రమైన పెనుగంచిప్రోలులో వేంచేసియున్న తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంనకు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా మధిర పట్టణానికి చెందిన కొంక గురవయ్య, వెంకాయమ్మ దంపతులు కుటుంబ సమేతంగా శ్రీ తిరుపతమ్మ అమ్మవారిని దర్శించుకుని శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారుచేయు నిమిత్తం రూ.51,116 విరాళంగా అందజేశారు. విరాలాన్ని ఆలయ ఇన్స్‌పెక్టర్లు బద్దుల కృష్ణమోహన్, టి శశికాపూర్లకు అందజేశారు. వారికి ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు, తీర్థప్రసాదాలు అందజేశారు.

కార్మిక వ్యతిరేక చట్టాలపై పోరాటం

- ఎన్‌సిహెచ్ శ్రీనివాస్

ప్రజాశక్తి- నందిగామ

కార్మిక చట్టాలపై ఐక్యంగా పోరాటం చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ పిలుపునిచ్చారు. సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్ సిఐటియు నందిగామ మండల 9వ మహాసభ శనివారం ఎస్‌టియు భవనంలో ఆదూరి సుశీల అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ సి హెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలపై పెద్ద ఎత్తున పోరాటాలు చేయాలని కోరారు. కనీస వేతనాలు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మిక చట్టాలపై కార్మికులందరి ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని కోరారు. అనంతరం సిఐటియు నందిగామ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. సిఐటియు మండల కార్యదర్శిగా కే గోపాల్, అధ్యక్షురాలుగా ఆదూరు సుశీల, కోశాధికారిగా టి తిరుమల దేవి, ఉపాధ్యక్షుడిగా దాసవరపు సైదా, ఉపాధ్యక్షులుగా కె. సరళ, కార్యదర్శిగా వెంకట్రావమ్మ, ఉపాధ్యక్షులుగా వి ఏసోబు, కమిటీ సభ్యులుగా పి మాణిక్యం,షేక్ హస్సన్, కర్రి వెంకటేశ్వరరావు, బి.లాజర్, కుక్కల శీను, లక్ష్మి తదితరులు నూతన కమిటీగా ఎన్నికయ్యారు.

సిఐటియు నందిగామ మండల నూతన కమిటీ

పిఎసిఎస్ నూతన సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు మండలం లక్ష్మీపురం సొసైటీ (పిఎసిఎస్) నూతన చైర్ పర్సన్ నెక్కలపు ప్రమీల, కార్యవర్గ సభ్యులతో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘు రామ్ శనివారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రూ.23 లక్షలతో నిర్మించిన నూతన సొసైటీ భవనాన్ని నెట్టం రఘురామ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సొసైటీలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సుంకర కృష్ణ మోహనరావు, లక్ష్మీపురం సర్పంచ్ గొల్లమందల శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి బొల్లినేని రఘురామ్, ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు పట్టణంలో ఎరువుల, పురుగు మందుల షాపులను టాస్క్‌ఫోర్స్ సిబ్బంది, తహశీల్దార్ ఉదయ భాస్కర్, ఎస్ఐ సత్యనారాయణ, వ్యవసాయ అధికారిణి పి.పద్మ సంయుక్తంగా శనివారం తనిఖీలు చేశారు. అన్ని షాపులలో స్టాక్ రిజిస్టర్లు, స్టాక్ బోర్డు, ఇన్వాయిస్, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. డీలర్లు ప్రతి రోజు స్టాక్ బోర్డు, స్టాక్ రిజిస్టర్ అప్డేట్ చేయాలని, సరుకు కొనుగోలు చేసిన ప్రతి రైతు సంతకం తీసుకుని బిల్లు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ గ్రామాలకు యూరియా అమ్మితే డీలర్‌షిప్ రద్దు చేస్తామని హెచ్చరించారు. గరిష్ట చిల్లర ధరకు మించి ఎరువులు అమ్మినా, కృత్రిమ కొరత సష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం

కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాంతి హైస్కూల్ లో 9, 10వ తరగతి విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ విఆర్‌కె నగర్ మహిళా ఆధ్వర్యంలో కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు పదో తరగతి తర్వాత లక్ష్యాన్ని ఏ విధంగా ఏర్పరుచుకోవాలి, ఆ లక్ష్యాన్ని చేరుకోవడానికి ఏ విధమైన కృషి చేయాలి అనే విషయాలపై అతిథిగా విచ్చేసిన మిరియాల సాంబశివరావు పిల్లలకు చక్కగా వివరించారు. ఈ కార్యక్రమాన్ని దేవినేని జోసీ కుమారి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా క్యాబినెట్ సెక్రటరీ పి.దివ్యవాణి, రీజనల్ చైర్ పర్సన్ లక్ష్మి, క్లబ్ అధ్యక్షులు జయగుణ, పాల్గొన్నారు.

లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి

ప్రజాశక్తి ఎ.కొండూరు

లేబర్ కోడ్లు రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎ.కొండూరు సిఐటియు కార్యాలయంలో టి.విజయలక్ష్మి అధ్యక్షతన శనివారం సిఐటియు మహాసభ జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎ.వెంకటేశ్వరావు మాట్లాడుతూ లేబర్ కోడ్‌ల రద్దు కోసం, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మిక వర్గం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎన్‌సిహెచ్ సుప్రజ మాట్లాడుతూ కార్మికుల డిమాండ్‌ల సాధన కోసం సంఘటితంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తొలుత ఎన్‌సిహెచ్ సుప్రజ అరుణపతాకాన్ని ఆవిష్కరించారు.

అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా జెట్టి వెంకటేశ్వరావు, కోకన్వీనర్లుగా టి.విజయలక్ష్మి, బి.లక్ష్మీ, పి.పద్మ, పంబి వెంకటేశ్వరావుతో పాటు 10 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వరరావు, మహిళా సంఘం నాయకులు ఆళ్ల ఉమాదేవి, పంబి శ్రావణి, రాజీ, జ్యోతి, మాధవి, పాల్గొన్నారు.

అరుణ పతాకాన్ని ఎగురవేస్తున్న సుప్రజ

'అమ్రిత సాయి'లో ఇంటర్నల్ హ్యాకథాన్

ప్రజాశక్తి-కంచికచర్ల

కంచికచర్ల మండలం పరిటాల సమీపంలోని అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలలో ఇంటర్నల్ హ్యాకథాన్ 2025 ను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామమోహన్ రావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ కె. రామ మోహన్‌రావు మాట్లాడుతూ క్వాంటమ్ కంప్యూటింగ్ అనే అడ్వాన్స్ టెక్నాలజీ మీద అవగాహనా కల్పించటంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏపీ ఎస్ సిహెచ్‌ఈ సౌజన్యంతో క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్‌ను నిర్వహిస్తున్నారని తెలిపారు. దీనిలో భాగంగా విద్యార్థులకు కళాశాలలో క్వాంటమ్ కంప్యూటింగ్ కు సంబంచిన అంశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ యం. శశిధర్ మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే విధంగా టెక్నాలజీని అభివృద్ధి చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఎస్ పిఓసి బి. బాలాజీ, ప్రోగ్రాం ప్రెసిడెంట్ డాక్టర్ ఎం శ్రీదేవి, అ పాల్గొన్నారు.

తిరువూరు పంచాయతీ కౌన్సిల్‌లో అభివృద్ధి పనులకు అభ్యంతరం

ప్రజాశక్తి - తిరువూరు

పాలకపక్షం సాధారణ నిధులు రూ.35 లక్షలు స్వాహా చేసేందుకు తయారుచేసిన ఏజెండాలోని కొన్ని అంశాలపై అభ్యంతరం తెలుపుతున్నట్లు వైసీపీకి చెందిన కౌన్సిలర్లు చైర్‌పర్సన్ కొలికపోగు నిర్మలకు డీసెంట్ నోట్ అందజేశారు. తిరువూరు నగర పంచాయతీ కౌన్సిల్ సాధారణ సమావేశం నిర్మల అధ్యక్షతన శనివారం జరిగింది. ఒకే పనికి రూ.ఐదు లక్షల చొప్పున సాధారణ నిధులు కేటాయిస్తూ ఎజెండాలో రెండు అంశాలుగా తీసుకురావటాన్ని వైసిపి కౌన్సిలర్లు పరసా శ్రీనివాసరావు, తంగిరాల వెంకటరెడ్డి అభ్యంతర వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు ఉపయోగించే నిధుల నుండి రూ.35 లక్షలను ఎటువంటి నిబంధనలు పాటించకుండా వివిధ పనులకు కేటాయించారని అధికారులను నిలదీశారు. గతంలో కూడా డ్రెయిన్ల తవ్వకం, పూడిక తీత పనులకు రూ.20 లక్షలు కేటాయించగా, తాము అడ్డుకోవడంతోనే పాలక పక్షం వెనక్కి తగ్గిందన్నారు. ఇప్పుడు కూడా జనరల్ ఫండ్ నుంచి నిధులు దండుకోడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కాలువలు పూడిక తీతకు ఇప్పుడు మళ్ళీ రూ.4 లక్షలకుపైగా ఖర్చు చేయడానికి కౌన్సిల్ సమావేశంలో ప్రతిపాదించడంపై కూడా చర్చించాలని డిమాండ్ చేశారు. నగర పంచాయతీలో ఔట్ సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికులకు మూడు కేటగిరీ వారిగా రూ.2500ల చొప్పున వేతనాల పెంపుదలకు సమావేశం ఆమోదం తెలిపింది.

ప్రైవేటు ఉపాధ్యాయులను ప్రభుత్వం గుర్తించాలి

ప్రజాశక్తి-విస్సన్నపేట

ప్రైవేట్ సంస్థల ఉపాధ్యాయులను, అధ్యాపకులను ప్రభుత్వం గుర్తించాలని ప్రైవేటు టీచర్ అండ్ లెక్చరర్స్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు బోట్ల శివ సత్యనారాయణ తెలిపారు. విస్సన్నపేటలో శనివారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల ప్రధానోత్సవం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రాష్ట్రంలోని లక్షలాదిగా ఉన్న ప్రైవేటు ఉపాధ్యాయులు, అధ్యాపకులు కూడా ఎన్నో ఏళ్లుగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడం జరుగుతోందన్నారు. సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించి రాష్ట్రంలో అర్హత, అనుభవం గల ప్రైవేటు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ఒక కమిటీని ఏర్పాటు చేసి వారికి కూడా అవార్డులు ప్రదానం చేయాలని కోరారు.

బాల్య వివాహాలతో అనర్థాలు : జిల్లా జడ్జి

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : నేటి ఆధునిక సమాజంలో కూడా కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు ఇంకా బాల్యంలోనే వివాహాలు చేయడానికి పూనుకోవడం చాలా దారుణమని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుర్రాల గోపి పేర్కొన్నారు. కృష్ణా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు చిన్న వయసులో గర్భధారణ వలన కలిగే నష్టాలపై శనివారం మచిలీప ట్నంలో న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ సమాజంలోని పౌరులు అందరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్యంలో వివాహం చేసి తల్లిదండ్రులు తమ బాధ్యత అయిపోయింది అనుకుంటే వారి బిడ్డ భవిష్యత్తు వారికి పుట్టబోయే పిల్లల భవిష్యత్తు కూడా అంధకారం అయ్యే పరిస్థితి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలతో మమేకమై పనిచేస్తున్న అంగన్వాడి వర్కర్లు ఆశా వర్కర్లు స్వచ్ఛంద సంస్థలు చిన్నవయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయకుండా తల్లిదండ్రులను చైతన్య పరచాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా బాల్య వివాహాలను అరికట్టడం కోసం చైతన్య సదస్సులు నిర్వహించామని, ముగింపు కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరైన వారందరూ చిత్తశుద్ధితో బాల్య వివాహాలను నిరోధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. పదవ అదనపు జిల్లా కోర్టు న్యాయమూర్తి బి బాబు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పోతురాజు, మచిలీపట్నం డీఎస్పీ చప్పిడి రాజా తదితరులు పాల్గొని ప్రసంగించారు.

మాట్లాడుతున్న ప్రధాన న్యాయమూర్తి గుర్రాల గోపి

వైద్యపరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గోసాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-కంకిపాడు : లయన్స్ క్లబ్ విజయవాడ రూరల్, డిహెచ్ ఆసుపత్రి సౌజన్యంతో శ్రీవిద్యాలయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఉచిత మెగా వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. ఈ వైద్యశిబిరాన్ని మాజీ ఎంపిపి దేవినేని రాజా, లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ తాతినేని శ్రీహరిరావు, లయన్స్ క్లబ్ సెక్రెటరీ లయన్ ఇంజనీర్ రావి సురేష్ బాబు,యర్రంశెట్టి శ్రీనివాసరావు చైర్మన్ డిస్ట్రిక్ట్ విజన్ కేర్ ప్రారంభించారు. ఈ శిబిరంలో దాదాపు 300 మందికి కళ్ళు, దంతసమస్యలతో పాటు సాధారణ రుగ్మతలకు పరీక్ష చేయించుకున్నారు. అవసరమైన వారికి మందులు, కళ్లజోళ్ళు ఉచితంగా అందించారు. డాక్టర్ చిగురుపాటి హాసిత, డాక్టర్.దావులూరి దినేష్, డాక్టర్ సాయి హర్షితలు వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ శిరీష, గ్రామ పెద్దలు పర్వతనేని తిలక్, నందమూరి మాధవ,చెల్లి సంగీతరావు పర్యవేక్షించారు.

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

వర్సిటీ విద్య సమాజానికి ఉపయోగపడాలి

- కెయూ ఉపకులపతి ఆచార్య కె. రాంజీ

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : విశ్వవిద్యాలయంలో విద్యనభ్యసించినవారు సమాజం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపే వారిలా తయారవ్వాలని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె. రాంజీ పిలుపునిచ్చారు. శనివారం కెయూ ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఇండక్షన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇంజనీరింగ్‌ను మంచి మార్కులతో పూర్తి చేయడమే కాకుండా మంచి నడవడికతో పూర్తిచేయడం ముఖ్యమన్నారు. ఇంజనీరింగ్ కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు కు నెల జీతం నలభై వేల నుండి నలభై ఐదు లక్షల వరకు ఉంటుందని, నైపుణ్యాను బట్టి ఆధారపడి ఉంటుందన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయంలో చదువు తున్న వారికి రెండువందల శాతం ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, ఇంజనీరింగ్ డీన్ ఆచార్య వైకె సుందర కృష్ణ, శ్రీసత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర ఇంచార్జి కె. సాయి అరుణ పాల్గొన్నారు.

విశాఖకు తరలిన జనసేన నాయకులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : విశాఖపట్నంలో శనివారం జరిగిన 'సేనతో సేనాని' కార్యక్రమానికి అవనిగడ్డ నియోజకవర్గం నుండి క్రియా వాలంటీర్లు విశాఖపట్నం తరలి వెళ్లారు. శుక్రవారం రాత్రి ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ కార్యకర్తల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేయగా ఆ బస్సును జెండా ఊపి యువ నాయకులు మండలి వెంకట్ రామ్ ప్రారంభించారు. నియోజకవర్గ నలుమూలల నుండి పెద్ద సంఖ్యలో జనసేన కార్యకర్తలు విశాఖకు తరలి వెళ్లారు.

చల్లపల్లిలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : గురువు పుట్టినరోజు సందర్భంగా రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచారు చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థులు. చల్లపల్లి రాజా కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (1988- 1920) సంఘం వ్యవస్థాపకులు విశ్రాంత ప్రిన్సిపాల్ టి. సాంబశివరావు పుట్టినరోజు సందర్భంగా స్థానిక చంద్ర రాజేశ్వరరావు వికాస కేంద్రంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం జరిగింది. కళాశాల పూర్వ విద్యార్థులు, వివేకానంద డిగ్రీ కళాశాల యువకులు, జర్నలిస్టులు కలసి 35 మంది రక్తదానం చేశారు. తాసిల్దార్ డి.ధనలక్ష్మి సిఐ కె. ఈశ్వరరావు, హెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి వెంకటేశ్వ రరావులు శిబిరాన్ని రక్తదాతలను అభినందించారు. మచిలీపట్నం రెడ్ క్రాస్ సభ్యులు రక్తాన్ని స్వీకరించారు. అనంతరం మాస్టారు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. చల్లపల్లి బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ నడకుదురులేలా బ్రహ్మేంద్ర, వైస్ చైర్మన్ రెడ్డి, కోశాధికారి ఎండి ఏకే జిలాని, పూర్వ విద్యార్థుల సంఘం కార్యదర్శి బిడిఆర్ ప్రసాద్, అడ్డాడ ప్రసాద్ పాల్గొన్నారు.

కృష్ణా మిల్క్ డెయిరీ డైరెక్టర్, పిఎసిఎస్ చైర్మన్లకు సన్మానం

ప్రజాశక్తి-గూడూరు : కృష్ణా మిల్క్ డైరీ డైరెక్టర్, పలువురు పిఎసిఎస్ చైర్మన్లను శనివారం సన్మానిం చారు. గూడూరు మండలంకు చెందిన అర్జా నగేష్ కృష్ణా మిల్క్ డైరీ డైరెక్టర్ గా, ఐజీవల కో ఆపరేటివ్ బ్యాంక్(పీఏసీఎస్)చైర్మన్ లగా ఎన్నికైన ముక్కొల్లు, జక్కం చర్ల,ఆర్సీపల్లి,కంకటావ, ఆకులమన్నాడు, రామన్న పేట, తరకటూరు, బ్యాంక్ చైర్మన్లు సమ్మెట రాఘవ ప్రసాద్, మురాల ధనుష్, సుంకర రవి,మత్తి సుబ్రహ్మణ్యం, ఎజ్జు శివాజీ, క్షత్రగడ్డ కృష్ణ, పాలగాని సీతామ హాలక్ష్మి సిద్ధులను గూడూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, డిసి చైర్మన్ పోతన స్వామి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గోపి నాగబాబు,కట్ట మునేశ్వర్ రావు, సిరివెళ్ల శ్రీను పాల్గొన్నారు.

3న హుండీల లెక్కింపు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీలను సెప్టెంబర్ 3న ఉదయం 9 గంటలకు అధికారుల సమక్షంలో లెక్కింపు జరుగుతుందని ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి ఎన్ సాంబశివరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ కె రవీంద్ర భరద్వాజ్ తెలిపారు.

విద్యార్థికి పుస్తకాల వితరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : విజయవాడలో ధనేకుల ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంజనీరింగ్ చదువుతున్న వక్కలగడ్డకు చెందిన దాసి చందు కుమారుడు సిరి వెంకట కు మొదటి సంవత్సరం పుస్తకాలు, క్యాలిక్యులేటర్ ను ఏపీ సచివాలయం న్యాయశాఖ జాయింట్ సెక్రటరీ వెలగపల్లి వెంకటేశ్వరరావు శనివారం అందజేశారు. ఇంజనీరింగ్ నాలుగు సంవత్సరాల మెటీరియల్ను అందిస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రముఖులు ఆటాడ ప్రసాద్, చెన్నం కోటేశ్వరరావు, మాతంగి నరసింహారావు, దాసి సీతారామరాజు, ఉప్పల సాంబశివరావు పాల్గొన్నారు.

వ్యవసాయ పద్ధతులపై శిక్షణ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గరికపాడు వ్యవసాయ పరిశోధన స్థానం, వ్యవసాయ శాఖ ఎన్టీఆర్ జిల్లా ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారుల శిక్షణా, సందర్శన కార్యక్రమం గరికపాడు కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె అమృత్ రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బాలాజీ, ఎమ్ రత్నశ్రీ, జిల్లా వనరుల కేంద్రం డి వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రస్తుత పరిస్థితుల్లో వివిధ వ్యవసాయ, ఉద్యాన పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అధిక వర్షాలకు ముంపుకు గురైన పంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతుల గురించి శాస్త్రవేత్తలు వివరించారు. శిక్షణ కార్యక్రమం అనంతరం వ్యవసాయ పరిశోధనా స్థానాను సందర్శించారు

సైబర్ నేరాలపై అవగాహన

ప్రజాశక్తి-జగయ్యపేట : నందిగామ డివిజన్ పరిధిలోని శక్తి బృందం జగ్గయ్యపేట పట్టణంలో బాలికల హైస్కూల్లో శనివారం శక్తి అనువర్తనం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ టీం పాల్గొంది.

ఎస్‌సి, ఎస్‌టిల అభివృద్ధికి కృషి చేయాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-పామర్రు : ఎస్సీ ఎస్టీ వర్గాల అభివద్ధి కోసం ఉన్న చట్టాలు సరిపోవని వారి అభివృద్ధి కోసం విద్యా, ఉపాధి, నైపుణ్యం వైపు దృష్టి పెట్టి గ్రామ స్థాయిలో అమలు చేయాలని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా కోరారు. ఎస్సీ,ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ల జాతీయ సదస్సు ఒడిశా రాష్ట్రం, భువనేశ్వర్‌లోని లోక్ సేవ భవన్ కాన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైంది.పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా రెండు రోజుల పాటు పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్‌సభ స్పీకర్ డాక్టర్ ఓమ్ బిర్లా, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జి, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జువాల్ ఓరం, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ నారాయణ సింగ్, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఫగన్ సింగ్ కులస్తే, ఒడిశా అసెంబ్లీ స్పీకర్ సురమా పెడీ, ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-పమిడిముక్కల : ఎజెండా లేకుండా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించడం తగదని ఎంపీటీసీ సభ్యులు వాకౌట్ చేశారు. శనివారం పమిడిముక్కల మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు కాసాని వేద సుప్రజా అధ్యక్షతవహించారు. పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని అగ్నిపర్రు సర్పంచ్ కోట మణిరాజ్ కోరారు. యూరియా గురించి రైతుల ఆందోళన అందుబాటులోకి తీసుకొస్తామని వ్యవసాయాధికారులు తెలిపారు. ఎంపీడీవో సీతారామరాజు, మండల విద్యాశాఖ అధికారి ఎం శ్రీనివాస్,విద్యుత్ ఏఈ శ్రీనివాస్, లంకపల్లి గ్రామ సర్పంచ్ వేమూరి రత్నకుమారి, కృష్ణాపురం సర్పంచ్ బలుసులమ్మ, కపిలేశ్వరపురం సర్పంచ్ నాగమణి, గ్రామ కార్యదర్శి స్వామి, విజయదుర్గ, వైస్ ఎంపిపిలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, పాల్గొన్నారు

కూచిపూడి కార్యదర్శిగా వీరహనుమాన్

ప్రజాశక్తి-మొవ్వ : కూచిపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి (పూర్తి అదనపు బాధ్యతలు)గా మంత్రి పాలెం పంచాయతీ కార్యదర్శిగా కొనసాగుతున్న ఈడే వీర హనుమాన్ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు కూచిపూడి కార్యదర్శిగా మొవ్వ పంచాయతీ కార్యదర్శి కళ్ళేపల్లి వెంకట సోమేశ్వరరావు కొనసాగారు.

చేపల చెరువు తవ్వకాలు నిలుపుదల చేయాలి : సిఐటియు

ప్రజాశక్తి - గుడివాడ : గుడ్లవల్లేరు మండలం విన్నకోట గ్రామం ఆవులదొడ్డో అక్రమంగా చెరువులు తవ్వకాన్ని వెంటనే ఆపాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సుందరయ్య భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి వసన్‌తో కలిసి మాదాల మాట్లాడుతూ ఇప్పటికే వ్యవసాయం పూర్తిగా కుంటుపడి ఈ మండల పరిధిలో పనులు లేక వ్యవసాయ సాగుదారులు అందరు ఇబ్బంది పడుతున్నారన్నారు. చేపల చెరువులు తవ్వకం కారణంగా వ్యవసాయ కూలీలు కూడా ఇబ్బంది పడే పరిస్థితి ఉంది కాబట్టి ఈ అక్రమంగా తవ్వుతున్న చెరువుల్ని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు ఇప్పటికే వ్యవసాయ రంగంలో ఉపాధి తగ్గిపోయి కూలీలు ఇబ్బంది పడతా ఉండగా వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసేటటువంటి పరిస్థితి నెలకొంటుందన్నారు. అధికారులకు మాత్రం ఎన్నిసార్లు విన్నవించినా ఈ మండలాల్లో వీటికిమాటికి ఏదో ఒక మూలన ఈ చేపల చెరువు తవ్వుతున్నారన్నారు. గతంలో అడ్డుకున్నప్పటికీ కూడా నిరంతరం జరుగుతోందని, ప్రభుత్వ అధికారులు మాత్రం కన్నెత్తి చూసేటువంటి పరిస్థితి లేకపోవడంతో అక్రమంగా తవ్వకాలు జరుగుతున్నాయన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు ఆపాలని లేని పక్షంలో ప్రజలను ఐక్యం చేసి వీటి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మిస్తామని తెలియజేస్తున్నా మన్నారు. చేపల చెరువులు తవ్వాలంటే 11 డిపార్ట్మెంట్ల అనుమతులు తీసుకోవాలని దాంట్లో ప్రధానమైనది రెవిన్యూ ,అగ్రికల్చర్ , ఇరిగేషన్, డ్రైనేజ్ , మత్స్య కార్యాలయాలు, మైనింగ్ ఇలా అనేక డిపార్ట్మెంట్లో అనుమతులు తీసుకుని చెరువులు తవ్వాలి కానీ మన జిల్లాలో అక్రమంగా ఏ అనుమతులు లేకుండా చెరువులు తవ్వుతున్నారన్నారు. సిపిఎం పట్టణ కార్యదర్శి ఆర్‌సిపి రెడ్డి, పి రజిని తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాదల వెంకటేశ్వరరావు

వణుకు పుట్టిస్తున్న వరదలు... కార్యాచరణ లేని ప్రణాళికలు

'15 లక్షల క్యూసెక్కులు వరద ఉధృతిని తట్టుకునేలా కృష్ణానది కరకట్టలను పటిష్టపరుస్తాం. కృష్ణా వరద నీటిని ఉపయోగించుకోవడానికి పది టిఎంసిల నిల్వ సామర్థ్యంతో ప్రకాశం బ్యారేజీకి దిగువన మరో రెండు బ్యారేజీలు నిర్మిస్తాం. బుడమేరు పరివాహక ప్రాంతాలు ముంపు భారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నాం. పంట పొలాలు ముంపు భారిన పడకుండా ముందస్తుగా కాలువలు, డ్రెయిన్ల మరమ్మతులు చేయడానికి వేసిన ప్రణాళికలు కార్యాచరణకు నోచుకోవడం లేదు.' దీంతో కృష్ణా నది, ముడమేరులకు వస్తున్న వరదలు పరివాహక ప్రాంత ప్రజల్లో వణుకు పుట్టిస్తున్నాయి. డెల్టా ప్రాంతంలోని కాలువలు, డ్రెయిన్లలో నీరు పారక కొద్దిపాటి వర్షాలకు పంటలు ముంపునకు గురై రైతులు నష్టపోతున్నారు. ఈ సీజన్ ప్రారంభంలో కాలువల దిగువ ప్రాంతాలకు నీరు అందక రైతులు అవస్థలు పడ్డారు. వర్షాలు కురిసిన సమయంలో కృష్ణాలో నాలుగు వేల ఎకరాల్లో వరి, ఇతర పంటలు ముంపునకు గురయ్యాయి. కాలువలు, డ్రయిన్లలో తూడు, పూడిక తీత పనులను సకాలంలో పూర్తి చేయకపోవడంతో ఈ పరిస్థితి తలెత్తిందని రైతులు వాపోయారు.

గత ఏడాది కృష్ణానదికి 11 లక్షల క్యూసెక్కులకుపైగా వరద వచ్చింది. బుడమేరు విజయవాడతో పాటు కృష్ణా జిల్లాలోని పరివాహక ప్రాంతాన్ని ముంచెత్తింది. ఇళ్లు పంట పొలాలు ముంపు భారిన పడి ప్రజలు భారిగా నష్టపోయారు. ఈ నేపథ్యంలోనే కృష్ణానది ఎడమ కరకట్ట విజయవాడ–పులిగడ్డ వరకు, దివిసీమ ప్రాంతంలోని కుడి ఎడమ కరకట్టలు, బుడమేరు పరివాహక ప్రాంతాల్లో కట్టల పటిష్టపరచడానికి రూ.వేల కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. దీనిలో భాగంగానే దివిసీమ ప్రాంతంలో పులిగడ్డ నుంచి కోడూరు మీదుగా సంగమేశ్వరం వరకు

వీక్షణం

కుడి కరకట్ట, పులిగడ్డ నుంచి నాగాయలంక మీదుగా సంగమేశ్వరం వరకు ఎడమ కరకట్టను ఐదు అడుగులు ఎత్తు పెంచడానికి 42.5 కిలో మీటర్లకు రూ.1400 కోట్లతో ప్రణాళికలు సిద్ధం చేశారు. కృష్ణానది ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు ఈ ఏడాదిలోనూ ప్రకాశం బ్యారేజీకి దిగువకు ఐదున్నర లక్షల క్యూసెక్కులకుపైగా నీరు విడుదల చేశారు. భారీ వర్షాలకు బుడమేరులోనూ భారీగా నీరు ప్రవహించింది. కరకట్టల పటిష్ట పరచకపోవడంతో భారీ వరదలు సంభవిస్తే ప్రమాదాలకు గురవుతామని ప్రజలు ఆందోళనకు గురయ్యారు. వరద ఉధృతి తగ్గాక ఊపిరి పీల్చుకున్నారు.

కృష్ణానది పరివాహక ప్రాంతంలో వేసవి నీటి ఎద్దడి సమస్యను అధిగమించడానికి, వృథాగా సముద్రం పాలవుతున్న కృష్ణా నీటిలో 10 టిఎంసిలు నిల్వ ఉంచడానికి ప్రకాశం బ్యారేజీకి దిగువున మరో రెండు బ్యారేజీల నిర్మాణానికి 2017 సంవత్సరం నుంచి ప్రభుత్వాలు వేల కోట్లలో ప్రణాళికలు రూపొందిస్తున్నాయి. రూ.నాలుగు వేల కోట్లతో మోపిదేవి మండలం బండికోళ్ల లంక, పెనమలూరు మండలం చోడవరం వద్ద బ్యారేజీలు నిర్మించాల్సి ఉంది. ప్రభుత్వాలు నిధులు మాత్రం విడుదల చేయడం లేదు. దివిసీమ ప్రాంతంలో వేలాది ఎకరాల పంట పొలాల ముంపునకు కారణమవుతున్న ఏడు ఔట్‌ఫాల్ స్లూయిజ్‌ల నిర్మాణానికి మరో రూ.3,200 కోట్లతో ప్రణాళికలు రూపొందించారు. ఈ ఏడాది వీటి తాత్కాలిక మరమ్మతులకు ప్రభుత్వం రూ.32 కోట్లు మాత్రమే విడుదల చేసింది. ఈ మరమ్మతులు సరైన ఫలితాలు ఇవ్వకపోవడంతో ఈ సీజన్‌లోనూ వేలాది ఎకరాల్లో పంటలు ముంపునకు గురయ్యాయి. వాతావారణ మార్పులతో బంగాళాఖాతంలో వాయుగుండాలు, అల్పపీడనాలు పెరిగిపోయాయి. ఉమ్మడి కృష్ణా జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రజలు, రైతులు నష్టపోకుండా ముందస్తు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయనేందుకు ప్రణాళికలు కార్యాచరణలోకి రాకపోవడం నిదర్శనంగా నిలుస్తోంది. చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా వ్యవహరించకుండా ప్రభుత్వాలు ప్రణాళికలకు కార్యరూపం ఇవ్వడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

డిఎస్ఆర్‌వి ప్రసాద్

విద్యార్థినికి లాప్టాప్‌ను అందజేస్తున్న మంచు విష్ణు

మహిళలను గౌరవించాలి హీరో మంచు మనోజ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

సమాజంలోని ప్రతి మహిళను గౌరవించాలని హీరో మంచు మనోజ్ సూచించారు. కులాలను రూపు మార్చాల్సిన బాధ్యత నేటి తరంపై ఉందని ఆయన పిలుపునిచ్చారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో స్టూడెంట్ ట్రైబ్ ఆధ్వర్యంలో జరిగిన విద్యా సదస్సుకు మంచు మనోజ్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులు, యువతను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రతి ఒక్కరిలో ఒక హీరో ఉంటాడని ఆ హీరోని మేల్కొలిపితే అద్భుతాలు సష్టించడంతోపాటు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఆయన తెలిపారు. సమాజంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలని ముఖ్యంగా మహిళలను గౌరవించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆయన తెలిపారు. ముఖ్యంగా ఆడవారి అనేది తగలకూడదని ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని ఆయన చెప్పారు. తాను నటించిన మిరాయి చిత్రం సెప్టెంబర్ 12వ తేదీన విడుదల కానుందని ఆ చిత్రాన్ని ప్రేక్షకులు వీక్షించి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఒక విద్యార్థికి 30 వేల రూపాయలు విలువచేసే లాప్టాప్‌ను ఆయన ఉచితంగా అందజేశారు.

ఉద్యోగుల డిమాండ్లపై కార్యాచరణ ప్రకటించాలి

- ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు డిఎస్ఎన్ రెడ్డి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల మాదిరిగానే ప్రభుత్వ ఉద్యోగులు సైతం కూటమి ప్రభుత్వంపై నమ్మకంతో ఓట్లు వేసి గెలిపించుకున్నామని, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఎపిఎన్‌జిజిఒ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి.సత్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం గాంధీనగర్‌లోని ఏపీ ఎన్జీజీవో హోమ్‌లో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు డి.ఎస్.ఎన్.రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులకు, పెన్షనర్లకు డిఎ/డిఆర్‌ను తక్షణమే మంజూరు చేసి విడుదల చేయాలని, పిఆర్‌సి కమిషనర్ పునర్నియామకంలో ఆలస్యం, పిఆర్‌సి నివేదిక తుదీకరణలో జాప్యం దృష్ట్యా ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తాత్కాలిక ఉపశమన భత్యం మంజూరు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పి. రమేష్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అడుగులు వేయాలన్నారు. సమావేశంలో జిల్లా సహాధ్యక్షులు వి.వి.ప్రసాద్, కోశాధికారి బి.సతీష్ కుమార్, పాల్గొన్నారు.

మేజర్ అవుట్ ఫాల్ డ్రెయిన్లలో డీసిల్టింగ్ పూర్తి చేయండి

- వివింసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి-విజయవాడ

ప్రస్తుత వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని మురుగునీటి పారుదలకు ఎక్కడా అడ్డంకులు లేకుండా సాఫీగా వెళ్లిపోయే విధంగా నగర పరిధిలోని మేజర్ అవుట్ ఫాల్ డ్రైన్లలో డీసిల్టింగ్ పూర్తి చేయ్యాలని విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నైజాం గేట్, కృష్ణవేణి క్లాత్ మార్కెట్, కబేళ, హౌసింగ్ బోర్డ్ కాలనీ ప్రాంతాలని పర్యటించి మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్‌లను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మేజర్ ఔట్ ఫాల్ డ్రైన్లలో వ్యర్థాలన్నింటినీ, డిషిల్టింగ్‌ను పూర్తి స్థాయిలో తొలగించాలని అన్నారు. కబేళను పరిశీలించి, జంతు వ్యర్థాలను సక్రమంగా నిర్వహణ చేయాలని, జంతు వ్యర్థాలతో సంపద సృష్టించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. హౌసింగ్ బోర్డ్ కాలనీ అన్న క్యాంటీన్ పరిశీలించి క్యాంటీన్లో మెరుగైన వసతులను కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ పర్యటనలో చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె. అర్జునరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె శ్రీనివాస్, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ అన్నపూర్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కమిషనర్, ఇతర అధికారులు

డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-విజయవాడ

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు చెందిన హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ పాఠశాలలో హెవీ మోటార్ వెహికల్ (హెచ్ఎంవి) డ్రైవింగ్ శిక్షణకు ఎన్.టి.ఆర్ జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మహిళలు సెప్టెంబర్ 7వ తేదిలోగా ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్‌సి కార్పోరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు షేక్ షాహిద్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల మహిళా అభ్యర్థులు పూర్తి చేసిన ధరఖాస్తుకు ల్కెట్ మోటార్ వెహికల్ ల్కెసెన్స్ (ఎల్ఎంవి), హెవీ డ్రైవింగ్ లెర్నర్స్ లైసెన్స్ రిజిస్ట్రేషన్ (ఎల్ఎల్ఆర్) పత్రాలను జత చేసి కృష్ణా జిల్లా కలెక్టరేట్‌లోని యస్.సి కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయవలసి ఉంటుందని, ఇతర వివరాలకు 96520 57244 నెంబర్‌ను సంప్రదించవచ్చని ఆ ప్రకటనలో తెలిపారు.

డిసిపిని కలిసిన సీనియర్ అధికారులు

ప్రజాశక్తి-విజయవాడ

ఏలూరు రేంజ్ పరిధిలోని పోలీస్ పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారిని వారి సీనియారిటీ అర్హతను బట్టి సూపరిండెంట్లుగా పదోన్నతి కల్పించి బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో శనివారం పోలీస్ కమిషనర్ వారి కార్యాలయం పరిపాలనా విభాగంలో సీనియర్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తూ సూపరిండెంట్లుగా పదోన్నతి పొందిన అధికారులు జె.పద్మ, ఎం.వాణి, ఎ.విజయలక్ష్మి, పి.నాగేశ్వరరావు నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబును వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అంధించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డిసిపి కెజివి.సరిత, సిపిఓ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పిఎసిఎస్ సభ్యుల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - తిరువూరు

తిరువూరు మండలం లక్ష్మీపురం సొసైటీ (పిఎసిఎస్) నూతన చైర్ పర్సన్ నెక్కలపు ప్రమీల, కార్యవర్గ సభ్యులతో కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘు రామ్ శనివారం ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా రూ.23 లక్షలతో నిర్మించిన నూతన సొసైటీ భవనాన్ని నెట్టం రఘురామ్, ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావుతో కలిపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి సొసైటీలు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా సీనియర్ నాయకులు సుంకర కృష్ణ మోహనరావు, లక్ష్మీపురం సర్పంచ్ గొల్లమందల శ్రీనివాసరావు, సొసైటీ కార్యదర్శి బొల్లినేని రఘురామ్, ఏఎంసీ చైర్మన్ రేగళ్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న 'గ్రాండ్ మ్యూజికల్ నైట్'

ప్రజాశక్తి-విజయవాడ

సినీ నటీమణి శ్రీదేవి 62వ జయంతి సందర్భంగా నగరంలోని విహెచ్ గ్రంథాలయంలో జరిగిన 'గ్రాండ్ మ్యూజికల్ నైట్' ప్రేక్షకుల్ని విశేషంగా అలరించింది. మహానటి సావిత్రి కళాపీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గాయనీ, గాయకులు ఎస్కే రసూల్ బాబు, జ్యోతి, లక్ష్మణ్ నాయక్, రాజ్ కిషోర్, రేష్మా, శిరీష, మల్లీశ్వరి, సీతా విశ్వనాథ్ తదితరులు.. శ్రీదేవి నటించిన వివిధ తెలుగు చిత్రాల్లోని సోలో, యుగళ గీతాలతో ప్రేక్షకుల్ని మైమరపించారు. 'కళాపీఠం' అధినేత్రి పరుచూరు విజయలక్ష్మి, డేవిడ్ రాజు, పి.వీరభద్రరావు, వేముల హజరతయ్య గుప్తా, మహేష్, ప్రబల శ్రీనివాసరావు, సిహెచ్ నరసింహారావు, ప్రసూనా రామన్– శ్రీనివాస్ (ట్రాక్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాయకులను సత్కరించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.